


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

19వ వసంతంలోకి ...

గ్రేటర్ హైదరాబాద్

శనివారం 14 ఫిబ్రవరి 2026 పేజీలు 9


# సైబరాబాద్ పోలీస్ 23 ఏళ్ల ప్రస్థానం

## అత్యాధునిక సాంకేతికతతో ప్రత్యేక గుర్తింపు - టీ హబ్‌లో పూర్వ సీపీలకు సన్మానం





మాదాపూర్,మేజర్ న్యూస్ : సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ 24వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం టీ-హబ్‌లో ప్రత్యేక స్మారక కార్యక్రమాన్ని నిర్వహించారు. 23 ఏళ్ల సేవా ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్న సైబరాబాద్ పోలీస్, ఆధు నిక సాంకేతిక పోలీసింగ్‌కు ప్రతీకగా ఎదిగిందని అధికారులు పేర్కొ న్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీజీపీ శివధర్ రెడ్డి హాజర య్యారు. సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్, మాజీ కమిషనర్లు, సీనియర్ రిటైర్డ్ అధికారులు కార్యక్రమంలో పాల్గొన్నారు. మాజీ డీజీపీ డా. ఎం. మహే ందర్ రెడ్డి, ఎస్. ప్రభాకర్ రెడ్డి, ద్వారకా తిరుమలరావు, స్పెషల్ హోం సెక్రటరీ సీవీ ఆనంద్, వి. నవీన్ చంద్ర, సందీప్ శాండిల్యా తదితరులు కమిషనరేట్ అభివృద్ధి ప్రయాణాన్ని స్మరించుకు న్నారు. ఈ సందర్భంగా మాజీ కమిషనర్లు మాటా ్లడుతూ, వేగంగా అభివృద్ధి చెందుతున్న నగర అవసరా లకు అనుగుణంగా సాంకేతిక ఆధారిత ఆధునిక పోలీసింగ్ అమలు చేయడం ద్వారా సైబరాబాద్ పోలీస్ ప్రత్యేక గుర్తింపు సాధిం చిందన్నారు. ప్రజలతో సాన్నిహిత్యం,

మిగతా 3లో

# కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ

## పేద కుటుంబాలు ఇబ్బంది పడకూడదన్నదే ప్రభుత్వ సంకల్పం : నవీన్ యాదవ్



ఎర్రగడ్డ..మేజర్‌న్యూస్.. పేద కుటుంబాలకు చెందిన ఆడపడుచులు వివాహాల సమయంలో ఎలాంటి ఇబ్బందులు పడపడకూడదన్నదే ప్రజా పాలన ప్రభుత్వం ముఖ్య ఉద్దేశం అని జూబ్లీహిల్స్ నియోజకవర్గం శాసనసభ్యులు వల్లాల నవీన్ తెలిపారు. కళ్యాణలక్ష్మి , షాదీముబారక్ పథకంలో భాగంగా బోరబండ డివిజన్‌కు 80 కుటుంబాలకు ప్రభుత్వం మంజూరు చేసిన చెక్కులను నవీన్ యాదవ్ చేతుల మీదుగా శుక్రవారం లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనకు పెద్ద పీట వేస్తుంది. ఇలాంటి ప్రజా ఉపయోగ పథకాలు ప్రతిష్టాత్మకంగా అమలు పరుచడమే ఇందుకు నిదర్శనం అని గుర్తు చేశారు. కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల అమలుతో పేదింటి ఆడబిడ్డల్లో ఆత్మస్థైర్యం పెంపుపొందుతుందని పేర్కొన్నారు. కళ్యాణలక్ష్మి ద్వార 28, షాదీముబారక్ పథకం ద్వార 52 మందికి నేడు చెక్కులను అందజేసినట్లు నవీన్ యాదవ్ తెలిపారు. జయశంకర్ కమ్యూనిటీ హాల్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో ఖైరతాబాద్ ఎంఆర్‌ఓ ప్రేంకుమార్, నగర మాజీ మేయర్, బోరబండ డివిజన్ మాజీ కార్పొరేటర్ సతీమణి హబీబా సుల్తాన, కాంగ్రెస్ పార్టీ నేతలు తదితరులు పాల్గొన్నారు

## డ్వాక్రా భవనం ఇతరులకు
# కేటాయింపుపై మహిళల ధర్నా



కూకట్‌పల్లి, మేజర్ న్యూస్ : బాలాజీ నగర్ డివిజన్‌లోని కె.పి.హెచ్.బి కాలనీ ధనలక్ష్మి సెంటర్ వద్ద డ్వాక్రా మహిళా గ్రూపులు నిర్వహించిన సమావేశం ఉద్రిక్తంగా మారింది. డ్వాక్రా మహిళల సమావేశాలు, శిక్షణా కార్యక్రమాల కోసం గతంలో ఏర్పాటు చేసిన భవనాన్ని ఇతర అవసరాలకు కేటాయించడాన్ని మహిళలు తీవ్రంగా వ్యతిరేకించారు. దాదాపు 100 మహిళా గ్రూపులు ఈ భవనాన్ని సమావేశాలు, ట్రైనింగ్ సెంటర్లు, కుట్టు మిషన్ శిక్షణ కోసం వినియోగిస్తున్న సమయంలో ఇతరులకు కేటాయించడం అన్యాయమని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. భవనాన్ని తిరిగి డ్వాక్రా మహిళలకే కేటాయించాలని డిమాండ్ చేస్తూ ధర్నా చేపట్టారు. ధర్నాకు సంఘీభావం తెలుపుతూ కూకట్‌పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు , బాలాజీ నగర్ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ పగుడాల శిరీష బాబురావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ, మహిళల సమావేశాలు, శిక్షణా కార్యక్రమాలు, కుట్టు మిషన్ ట్రైనింగ్ నిమిత్తం ఏర్పాటు చేసిన భవనాన్ని ఇతర పనులకు కేటాయించడం

మిగతా 3లో

# పేదలకు అండగా ఉచిత వైద్య శిబిరాలు



అమీర్ పేట,మేజర్ న్యూస్: పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించడం నేటి కాలంలో ఒక భారంగా మారిందని, చిన్నపాటి ఆరోగ్య సమస్యలతో వైద్యుల వద్దకు వెళ్లినా పరీక్షల పేరిట వేలాది రూపాయలు ఖర్చు చేయాల్సి వస్తోందని మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం సనత్ నగర్ లోని బి.కెగూడలో గల సీనియర్ సిటిజన్స్ కౌన్సిల్ కార్యాలయంలో లయన్స్ క్లబ్, మాతా సేవా సమితి సంయుక్తంగా నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ముఖ్య ఆహ్వానితులుగా హాజరై ఆయన శిబిరాన్ని ప్రారంభించారు. శిబిరంలోని డెంటల్, క్యాన్సర్, గుండె వంటి వివిధ విభాగాల వైద్యులతో ఆయన ముచ్చటించి అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ పేదలకు ఉచిత వైద్య శిబిరాలు అండగా నిలుస్తాయన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో వైద్యం ఎంతో ఖరీదైందని, ఆర్థిక ఇబ్బందుల వల్ల పేదలు చికిత్స చేయించుకోవడానికి వెనుకాడటం విచారకరమని తలసాని పేర్కొన్నారు. పేదల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం కార్పొరేట్ స్థాయిలో ఉచిత వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గత కెసిఆర్ ప్రభుత్వం పేదల కోసం నిమ్స్, గాంధీ, ఉస్మానియా వంటి ఆసుపత్రులతో పాటు నగరంలోని ఎర్రగడ్డ, అల్వాల్, కొత్తపేట

మిగతా 3లో

# ఓసిల మహా ధర్నాకు ఏర్పాట్లు పూర్తి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ఓసి ల న్యాయమైన డిమాండ్ల సాధనకు ఈ నెల 23 న డిల్లీలో జాతీయ స్థాయిలో నిర్వహించే ఓసి ల మహా ధర్నాకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు,అధికారుల అనుమతికూడా పొందినట్లు ఓసి సామాజిక సంక్షేమ సంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు తెలిపారు .ఈ మహా ధర్నా కు రాష్ట్ర వ్యాప్తంగా ఓసి సామాజిక వర్గీయులు తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు . ఈ మేరకు శుక్రవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో జరిగిన మీడియా సమావేశంలో జేఏసీ జాతీయ రాష్ట్ర ముఖ్య నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. డిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిర్వహించ తలపెట్టిన ఈ మహా ధర్నాకు, 5 ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. హైదరాబాద్ నుంచి ఒకటి, కాజీపేట నుంచి ఒకటి, విజయవాడ నుండి మరో రెండు రైళ్లు ఉన్నట్లుగా తెలిపారు. అగ్రవర్ణాల్లో ఆర్థికంగావెనుక బడి ఉన్నవారు రిజర్వేషన్లు లేమి కారణంగా అటు సంక్షేమ పథకాలతో పాటు రాజకీయ పదవులు పొందలేక పోతున్నారని అన్నారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు పటిష్టంగా అమలు చేసేందుకు జాతీయ ఈడబ్ల్యూఎస్ కమిషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. బ్యాక్ లాగ్ పోస్టులను ఈడబ్లూఎస్ వారితోనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.అర్హతకు వార్షికాదాయ పరిమితి రూ .10లక్షలకు పెంచాలని, అన్ని వర్గాల పేద లకు న్యాయం జరగడానికి రిజర్వేషన్లలో క్రిమి లేయర్ పద్ధతి కి రాజ్యాంగ సవరణ ద్వారా చట్టం తేవాలని రామారావు డిమాండ్ చేశారు. ఈనెల 23న డిల్లి లో 10వేల మంది తో ఓసి జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించే జాతీయ స్థాయి ఓసి ల మహా ధర్నా ఒక చారిత్రాత్మకంగా నిలుస్తుందని రామారావు వెల్లడించారు. జాగృతి అధ్యక్షురాలు కవితకు తమ మద్దతు ఉంటుందని తెలిపారు.

# శ్రీ హరి హర క్షేత్ర దేవస్థానంలో నూతన పాలక మండలి ప్రమాణ స్వీకారం

కూకట్‌పల్లి, మేజర్ న్యూస్ : కూకట్‌పల్లి భరత్‌నగర్ కాలనీలోని శ్రీ హరి హర క్షేత్ర దేవస్థానంలో నూతన పాలక మండలి ప్రమాణ స్వీకార కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా జరిగింది. దేవాదాయ ధర్మాదాయ శాఖ ఇన్స్పెక్టర్ మోహన్ రెడ్డి, ఆలయ కార్యనిర్వాహణాధికారి సతీష్ బాబు ఆధ్వర్యంలో నూతన సభ్యులతో ప్రమాణ స్వీకారం నిర్వహించారు. పాలక మండలి సభ్యులుగా సూర్యనారాయణమూర్తి, బిక్షపతి గౌడ్, సత్యనారాయణ, నాగేంద్రబాబు, వెంకటపతి రాజు, మణెమ్మ తదితరులు బాధ్యతలు స్వీకరించారు. ఆలయ అభివృద్ధి, భక్తులకు మెరుగైన సదుపాయాల కల్పన, పారదర్శక పరిపాలన కొనసాగించడం తమ ప్రధాన లక్ష్యమని సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో భరత్‌నగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఆలయ కమిటీ మాజీ అధ్యక్షులు పి. నాగిరెడ్డి పాల్గొని నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా , టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బండి రమేష్ మాట్లాడుతూ, దేవాలయాల అభివృద్ధి మరియు సంస్కృతి పరిరక్షణకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి



ఉంటుందని పేర్కొన్నారు. భక్తుల సౌకర్యాల కోసం అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు మధుసూదనరావు, చెన్న కేశవులు, వెంకట్ యాదవ్, వెంకటేశ్వర్లు, హనుమంత్ రావు, రామకృష్ణ, రాజు , రవి, అప్పా బజార్ నరేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# తయారీ రంగానికి కృత్రిమ మేధస్సు కేంద్రం కోసం ఐఐటీ బాంబే



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : తయారీ రంగంలో కృత్రిమ మేధస్సు ఆధారిత పరిశోధనలకు ఊతమివ్వడానికి ఐఐటీ బాంబే మరియు అమెరికాకు చెందిన కొలంబియా విశ్వవిద్యాలయం మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. "కొలంబియా--ఐఐటీ బాంబే తయారీ రంగ కృత్రిమ మేధస్సు కేంద్రం" స్థాపనకు సంబంధించిన ఈ ఒప్పందంపై రెండు విద్యాసంస్థల ప్రతినిధులు సంతకాలు చేసి పరస్పరం మార్పిడి చేసుకున్నారు. ఈ కార్యక్రమం కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ సమక్షంలో జరిగింది. న్యూ ఢిల్లీలోని భారత్ మండపంలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యాశాఖ రాష్ట్ర మంత్రి డా. సుకాంత మజుమ్దార్, ఉన్నత విద్యా కార్యదర్శి డా. వినీత్ జోషి, పాఠశాల విద్య , సాక్షరత కార్యదర్శి సంజయ్ కుమార్, ఎలక్ట్రానిక్స్ మరియు సమాచార సాంకేతిక మంత్రిత్వ శాఖ కార్యదర్శి ఎస్. కృష్ణన్ తదితరులు పాల్గొన్నారు. ఇరువైపుల విద్యా, పరిపాలనా ప్రతినిధుల సమక్షంలో ఈ భాగస్వామ్యానికి అధికారిక రూపం దక్కింది. ఐఐటీ బాంబే తరఫున డైరెక్టర్ ప్రొఫెసర్ శిరీష్ కేదారే, కొలంబియా విశ్వవిద్యాలయం తరఫున సీనియర్ వైస్ ప్రోవోస్ట్ ప్రొఫెసర్ సొలేమేన్ కచాని ప్రతినిధి బృందాలకు నాయకత్వం వహించారు. ఈ కేంద్రం పరిశోధన మరియు అనువర్తిత కార్యక్రమాలపై దృష్టి సారించి, వాస్తవ తయారీ అవసరాలకు అనుగుణంగా బలమైన, విస్తరణ సాధ్యమైన, మానవ కేంద్రిత కృత్రిమ మేధస్సు వ్యవస్థలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు సాగనుంది. ఇప్పటికే పలు పరిశ్రమల భాగస్వాములు ఈ కేంద్రంతో కలసి పనిచేయడానికి ఆసక్తి వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. సెమీకండక్టర్లు, రోబోటిక్స్, పారిశ్రామిక తయారీ, ఔషధ ఉత్పత్తులు, ఆహార ప్రాసెసింగ్, పెట్రోరసాయనాలు, నిర్మాణం, రవాణా తదితర రంగాలు ఈ కేంద్ర పరిధిలోకి వస్తాయి. పాత యంత్రాలు, గందరగోళ డేటా, తక్షణ ప్రక్రియ పరిమితులు, బహుభాషా కార్మిక శక్తి వంటి సవాళ్లను దృష్టిలో ఉంచుకుని సమగ్ర పారిశ్రామిక కృత్రిమ మేధస్సు మౌలిక వసతుల అభివృద్ధి చేపట్టనున్నారు. పరిశ్రమలతో సన్నిహిత భాగస్వామ్యంతో అనువర్తిత పరిశోధన, నైపుణ్యాభివృద్ధి, స్టార్టప్‌ల ప్రోత్సాహం ద్వారా దేశ తయారీ రంగానికి ఈ కేంద్రం దోహదం చేయనుంది.

# ఆడపిల్లల అవసరాలను తీర్చిన శ్రీ ఆకాంక్ష

ముషీరాబాద్ మేజర్ న్యూస్ :శ్రీ ఆకాంక్ష చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక కార్యదర్శి పాలపర్తి సంధ్యారాణి విద్యనగర్, నల్లకుంట ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాల ల్లో రెండు రోజులుగా సానిటరీ న్యాప్కిన్స్ మరియు తినుబండారాలు వితరణ చేయడం జరిగింది.ఆమె మాట్లాడుతూ గత ఐదు సంవత్సరము లుగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ఆడపిల్లలకు నెలసరి సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు,శుభ్రతను తెలియచేస్తూ సానిటరీ న్యాప్కిన్స్ ని తమ సంస్థ ద్వారా వితరణ చేస్తున్నామని,కృష్ణ కందల(అమెరికా) గారి సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలియచేశారు.. సుబ్బలక్ష్మి,మార్గరెట్ రాణి,భార్గవి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.




## బిసి సింహ గర్జన విజయవంతం చేయాలి

### బిసి సింహ గర్జన గోడ పత్రికను ఆవిష్కరించిన బిసి జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్‌యాదవ్




వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఈనెల 22వ తేదీన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విజయవాడ నాగార్జున యూనివర్శిటి ఎదురుగా బిసివై పార్టీ జాతీయ అధ్యక్షుడు బోడె రామచంద్ర యాదవ్ ఆధ్వర్యంలో చేపడుతున్న బిసి సింహ గర్జనను తెలుగు రాష్ట్రాలకు చెందిన బిసికులాల ప్రజలందరూ, బిసిలందరూ హాజరై విజయవంతం చేయాలని బిసి జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ పిలుపునిచ్చారు. శుక్రవారం బిసివై పార్టీ పొలిటికల్ అఫైర్ కమిటి సభ్యుడు చిలుకల శ్రీనివాస్‌యాదవ్ తో కలిసి డాక్టర్ దాసరి అజయ్ కుమార్‌యాదవ్ బిసి సింహ గర్జన గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో గత ప్రభుత్వాలు బిసిలను ఓటు బ్యాంకుగానే వాడుకున్నాయన్నారు. బిసివై పార్టీ జాతీయ అధ్యక్షుడు రామచంద్రయాదవ్ ఆధ్వర్యంలో చేపట్టిన బిసి సింహ గర్జన ను తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో ఉన్న బిసిలందరూ పాల్గొని విజయవంతం చేయాలన్నారు. తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ లో ఉన్న ప్రభుత్వాలు బిసిలను మోసం చేస్తు పబ్బం గడుపుతున్నాయన్నారు. బిసివై పార్టీ బిసిల నాయకత్వంలో పని చేస్తున్న పార్టీ అన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో గెలిచిన, పోటీ చేసిన అభ్యర్థులకు కౌలె జగన్నాథం శుభాకాంక్షలు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃతెలంగాణ రాష్టంలో ఇటీవల జరిగిన మున్సిపల్, కార్పోరేషన్ ల ఎన్నికలలో పోటీ చేసి గెలిచిన, పోటీ చేసిన విశ్వకర్మ అభ్యర్దులకు అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాదం శుభాకాంక్షలు తెలిపారు. ఇప్పటి వరకు విశ్వబ్రాహ్మణులు అధికారంలో లేక మన వారిని పట్టించుకోకపోవడం మూలంగా విశ్వకర్మ జాతి వెనుకబడి పోయిందని, ఇప్పటికైనా విశ్వకర్మలు రాజ్యాధికారం దిశగా పయనించాలని ఆయన ఆకాంక్షించారు. బిసిలందరు రానున్న గ్రేటర్ ఎన్నికల్లో పోటీ చేసి గెలుపుదిశగా పయనించాలని, బిసిలు బిసి అభ్యర్దులనే గెలిపించుకోవాలని జగన్నాదం కోరారు.

## సౌదీలో ఖైదీ జీవితం గడుపుతున్న వెంకటేష్‌ను కాపాడండి




హిమాయత్ నగర్ ,మేజర్ న్యూస్ : పని కోసం సౌదీ వెళ్లి అక్రమ కేసు లో అరెస్టై, జైలు జీవితం గడుపుతున్న రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన కమటం వెంకటేష్ ను కాపాడి రాష్ట్రానికి తీసుకురావాలని తెలంగాణ ఎస్సీ, ఎస్టీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు తడకొండ సత్యరాజు వర్మ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శుక్రవారం బాధితుని తల్లి కమటం కాంతమ్మ , మాదిగ సంఘాల నేత చంద్రయ్య తో కలిసి ఆయన మాట్లాడారు. జగిత్యాల జిల్లాకు చెందిన నకిలీ ఏజెంట్ తునికి శేఖర్ మాటలు నమ్మి బాధితుడు సౌదీకి వెళ్లినట్లు చెప్పారు. అక్కడ రెండు నెలల వరకు పని చూపకుండా అక్రమ మద్యం అమ్మకం దందా చేపించడంతో, అక్కడి పోలీసులు అరెస్టు చేసినట్లు తెలిపారు. దీనిపై ఈ నెల 10న ప్రజాదర్బార్ నందు బాధితుడు తల్లి ఫిర్యాదు చేయడంతో ప్రభుత్వం స్పందించి అక్కడి ఎంబసీ తో మాట్లాడటం జరిగిందన్నారు. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య సైతం తమ ఫిర్యాదుకు స్పందించి మోసగించిన ఏజెంట్ పై బోయినపల్లి స్టేషన్లో కేసు నమోదు చేయించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పెద్దలకు, కేంద్రమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. వెంటనే బాధితున్ని రాష్ట్రానికి రప్పించే ఏర్పాట్లు కూడా చేయాలని ఈ సందర్భంగా వారు వేడుకొన్నారు. ఈ సమావేశంలో మడి పెల్లి లక్ష్మి, బాబు చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు

# బర్త్ డే పేరుతో బరితెగింపు... అడ్డగుట్టలో అర్ధరాత్రి అల్లర్లు

● అర్ధరాత్రి టపాకాయల శబ్దాలతో చిన్నారులు, వృద్ధులకు నిద్రాభంగం ● హాస్టల్ యువత వేడుకలతో కాలనీలో శాంతికి భంగం ● రాత్రి వేళల అల్లరిపై కఠిన చర్యలు కోరుతున్న వాసులు ● హాస్టల్ నిర్వాహకుల బాధ్యత ఎక్కడ? స్థానికుల ప్రశ్న ● బరితెగింపు సెలబ్రేషన్స్ ● బర్త్ డే అంటూ శృతి మించిన హంగామా రోడ్లపైనే కేకు కటింగ్‌లు ● అర్ధరాత్రి బాణాసంచా కాల్చివేత ● భారీ శబ్దాలతో ఉలిక్కిపడుతున్న జనాలు ప్రమాదంలో వృద్ధులు, చిన్నారులు నిశ్శబ్ద వాతావరణం రణరంగంగా గాలి-శబ్ద కాలుష్యంపై ఆందోళన ● అడ్డగుట్టలో పోకిరీలకు అడ్డుకట్ట పడేనా?

కూకట్ పల్లి మేజర్ న్యూస్, హైదర్ నగర్ డివిజన్ అడ్డగుట్ట కాలనీ రాత్రివేళల ప్రశాంతత తీవ్రంగా భంగమవుతోందని నివాసితులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాలనీలోని ప్రైవేట్ హాస్టళ్లలో ఉంటున్న కొంతమంది యువత, బర్త్‌డే వేడుకలు పేరుతో అర్ధరాత్రి తర్వాత రోడ్లపైకి దిగి టపాకాయలు కాల్చడం, గోలగోలగా సంబరాలు జరపడం రోజువారీ సమస్యగా మారిందని స్థానికులు చెబుతున్నారు. అర్ధరాత్రి దాటిన తర్వాత వినిపిస్తున్న టపాకాయల పేలుళ్లతో చిన్నారులు ఉలిక్కిపడి లేస్తుండగా, వృద్ధులు గుండె దడతో రాత్రంతా మేల్కొని ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. ఉద్యోగస్తులు, విద్యార్థులు మరుసటి రోజు పనులకు అలసటతో వెళ్లాల్సి వస్తోందని వాసులు వాపోతున్నారు.

**"ఇది సంబరాలా? లేక కాలనీ శాంతిపై దాడా?" అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు...** సమస్యను పలుమార్లు పోలీసుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం కనిపించలేదని ఆరోపిస్తున్నారు. రాత్రి వేళల నిబంధనలు, శబ్ద కాలుష్య చట్టాల అమలుపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి. హాస్టల్ నిర్వాహకులపై కూడా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రాత్రి 10 గంటల తర్వాత గేట్ల నియంత్రణ, సెక్యూరిటీ పర్యవేక్షణ కఠినంగా ఉండాల్సిన చోట నిర్లక్ష్యం కనిపిస్తోందని స్థానికులు అంటున్నారు. "విద్యార్థుల పేరుతో కాలనీ ప్రశాంతతను బలి చేయొద్దు" అని హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు జోక్యం చేసుకుని రాత్రివేళల అల్లరికి చెక్ పెట్టాలని కాలనీవాసులు డిమాండ్ చేస్తున్నారు.

**అడ్డగుట్టలో పోకిరీలకు అడ్డుకట్ట పడేనా?"** రాత్రివేళల్లో అల్లర్లు సృష్టిస్తున్న వారిపై, నిబంధనలు ఉల్లంఘిస్తున్న హాస్టళ్లపై పోలీసులు తక్షణ చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు డిమాండ్ చేస్తున్నారు.

**శాంతి పరిరక్షణకు చర్యలు అవసరం..** రాత్రివేళల్లో కాలనీ ప్రశాంతతకు భంగం కలగకుండా పోలీసులు, సంబంధిత అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని నివాసితులు అభిప్రాయ పడుతున్నారు. సంబరాలు వ్యక్తిగతమైనవే అయినప్పటికీ, అవి సమాజానికి ఇబ్బంది కలిగించకుండా ఉండాలని సూచిస్తున్నారు. పోలీసుల జోక్యం కోరుతూ అడ్డగుట్టల నడుస్తున్న ప్రైవేట్ హాస్టళ్లపై పోలీసుల నిఘా ఏర్పాటు చేయాలని కోరుతున్నారు . రాత్రివేళల్లో అల్లర్లు సృష్టిస్తున్న వారిపై, నిబంధనలు ఉల్లంఘిస్తున్న హాస్టళ్లపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు డిమాండ్ చేస్తున్నారు.

# ఎన్నిక ఏదైనా గెలుపు కాంగ్రెస్ పార్టీదే మాజీ ఎంపీ వి హనుమంతరావు





రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 13 : మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ విజయ సాధించినందుకు పిష్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ , పీసీసీ ప్రధాన కార్యదర్శి నాగభూషణం, పిసిసి ఉపాధ్యక్షులు సురేష్, కాంగ్రెస్ పార్టీ ఖైరతాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి తోలుపునూరి కృష్ణ గౌడ్ మాజీ రాజ్యసభ సభ్యుడు వి హనుమంతరావుతో పాటు అంబర్ పేట్ నియోజక వర్గ ఇంచార్జ్ డాక్టర్ రోహిత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపి స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజలంతా కాంగ్రెస్ పార్టీ వైపే ఉన్నారని రాబోవు గ్రేటర్ ఎన్నికలలో కూడా కాంగ్రెస్ పార్టీ అధిక సీట్లు కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీకాంత్, శ్రీమంత్ గిరి, శాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## విజేతలతో ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు సమావేశం



దుండిగల్ మేజర్ న్యూస్ : సంగారెడ్డి జిల్లా పఠాన్ చెరు నియోజకవర్గం గడ్డపోతారం మున్సిపల్ ఎన్నికల్లో ఆ పార్టీ సీనియర్ నాయకుడు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఇన్చార్జిగా వ్యవహరించారు. బీఆర్ఎస్ విజయకేతనం ఎగురవేసిన సందర్భంగా శుక్రవారం ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు తన నివాసంలో గెలిచిన అభ్యర్థులతో సమావేశం ఏర్పాటు చేశారు. మొత్తం 18 వార్డులు ఉన్న ఈ మున్సిపాలిటీలో 14 బీఆర్ఎస్ అభ్యర్థులు విజయం సాధించగా, 18వ వార్డు ఇండిపెండెంట్ అభ్యర్థి పోతారం సతీష్ ముదిరాజ్ కూడా బీఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. ఇలా గడ్డపోతారం బీఆర్ఎస్ బలం 15కు చేరింది. ఈ సభలో ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు విజేతలతో మాట్లాడుతూ ప్రజల అభ్యర్థనలను సమర్థవంతంగా అమలు చేయాలని, కలసి పనిచేయడం ద్వారా మున్సిపల్ అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. గెలిచిన కౌన్సిలర్లకు శుభాకాంక్షలు తెలియజేసి, భవిష్యత్తులో చేపట్టవలసిన దిశానిర్దేశాలను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ కొలను బాలిరెడ్డి, మాజీ సర్పంచ్‌లు పులిగిల్ల ప్రకాష్ చారీ, రవీందర్, సురేందర్ గౌడ్, నీరుడి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ మజ్దూర్ సంఘ్ జాతీయ అధ్యక్షుడికి ఘన సన్మానం



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : భారతీయ మజ్దూర్ సంఘ్ జాతీయ అధ్యక్షులుగా ఎన్నికైన సుంకరి మల్లేశం గారిని స్టేట్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలసి ఘనంగా సన్మానించారు. పుష్పగుచ్ఛాలు అందజేసి శాలువాతో సత్కరించిన నాయకులు, ఆయన ఎన్నిక సంస్థకు గర్వకారణమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కార్యాలయ ప్రాంగణం అభినందనలతో మార్మోగింది. సన్మాన కార్యక్రమంలో పలువురు నాయకులు మాట్లాడారు. సుంకరి మల్లేశం గారి నాయకత్వం కార్మికుల హక్కుల పరిరక్షణలో మరింత దృఢత్వాన్ని తీసుకువస్తుందని వారు విశ్వాసం వ్యక్తం చేశారు. సంస్థ అభివృద్ధి, సభ్యుల సంక్షేమం దిశగా ఆయన ముందడుగు వేస్తారని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఎంఎస్ రాష్ట్ర వ్యవస్థాపక కార్యదర్శి రామ్మోహన్ గారు, సీనియర్ నాయకులు జయందర్ గారు, బీఎంఈయూ ప్రధాన కార్యదర్శి టి. కృష్ణ గారు, ఉపాధ్యక్షుడు ఎం. రాధాకృష్ణ గారు, అదనపు ప్రధాన కార్యదర్శి ఎస్. ప్రదుమన్ గారు పాల్గొన్నారు. నాయకులు రూపేష్ మరియు రసూల్ కూడా హాజరై తమ శుభాకాంక్షలు తెలిపారు. చివరగా సుంకరి మల్లేశం గారు స్పందిస్తూ, తమపై ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్మికుల సంక్షేమం, సంస్థ బలోపేతం తమ ప్రధాన లక్ష్యమని పేర్కొంటూ, అందరి సహకారంతో ముందుకు సాగుతానని హామీ ఇచ్చారు. కార్యక్రమం స్నేహపూర్వక వాతావరణంలో ముగిసింది.

# సైబరాబాద్ పోలీస్ 23 ఏళ్ల ప్రస్థానం

**మొదటిపేజీ తరువాయి...** పారదర్శకత, వేగవంతమైన సేవలే సమర్థ పోలీసింగ్‌కు బలమని పేర్కొన్నారు. డీజీపీ శివధర్ రెడ్డి మాట్లాడుతూ, సైబరాబాద్‌లో సేవలందించిన అధికారులు కట్టుదిట్టమైన పనితీరు, సమర్థతతో కమిషనరేట్‌కు విశిష్ట స్థానం తీసుకువచ్చారని తెలిపారు. అంతర్జాతీయ స్థాయిలో కూడా సైబరాబాద్ పోలీసింగ్‌కు గుర్తింపు లభించడం గర్వకారణమని అన్నారు. మాజీ డీజీపీ డా. మహేందర్ రెడ్డి మాట్లాడుతూ, 2003 మెట్రోపాలిటన్ చట్టం కింద కమిషనరేట్ ఏర్పాటు కావడం ద్వారా ఆధునిక పోలీసింగ్‌కు బలమైన పునాది పడిందని గుర్తుచేశారు. సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్ మాట్లాడుతూ ఐటీ కేంద్రంగా అభివృద్ధి చెందిన సైబరాబాద్ ప్రాంతంలో పరిశ్రమలతో సమన్వయం, సైబర్ భద్రత బలోపేతం, సాంకేతిక వినియోగం ద్వారా ప్రజా సేవలను మరింత సమర్థవంతంగా అందించేందుకు చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో సైబరాబాద్ పోలీస్ చరిత్ర, ముఖ్య విజయాలు, ప్రాధాన్య కార్యక్రమాలు ప్రతిబింబించే ప్రత్యేక స్లైడ్ షో ప్రదర్శించారు. అనంతరం అతిథులను సన్మానించారు. మొత్తంగా రెండు దశాబ్దాలకు పైగా సాగిన ఈ ప్రయాణంలో సాంకేతిక, సమన్వయం, ప్రజా సేవలను ఆధారంగా చేసుకుని సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ ఆధునిక పోలీసింగ్‌కు ఒక ప్రమాణంగా నిలుస్తోందని పలువురు అధికారులు అభిప్రాయపడ్డారు.

## డ్వాక్రా భవనం ఇతరులకు కేటాయింపుపై మహిళల ధర్నా

**మొదటిపేజీ తరువాయి...** సరైంది కాదని పేర్కొన్నారు. భవనాన్ని డ్వాక్రా మహిళలకు కేటాయించాలని సంబంధిత అధికారులకు సూచించినట్లు తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లో కూడా మహిళలకు ఇబ్బందులు కలగకుండా వారి కార్యకలాపాలు నిరంతరాయంగా కొనసాగేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించినట్లు తెలిపారు.

# పేదలకు అండగా ఉచిత వైద్య శిబిరాలు

**మొదటిపేజీ తరువాయి...** ప్రాంతాలలో నూతన హాస్పిటల్స్ నిర్మాణానికి శ్రీకారం చుట్టిందన్నారు. ప్రతి జిల్లాకు ఒక మెడికల్ కాలేజీని ఏర్పాటు చేసిన ఘనత ఆ ప్రభుత్వానిదేనని ఆయన గుర్తు చేశారు. స్వచ్ఛంద సంస్థలు ఇలాంటి శిబిరాలు నిర్వహించడం వల్ల నిరుపేదలకు ఎంతో మేలు జరుగుతుందని తలసాని ప్రశంసించారు. ఈ ఉచిత వైద్య శిబిరాల పట్ల ప్రజల్లో అవగాహన కల్పించాలని పార్టీ నాయకులకు పిలుపునిచ్చిన ఎమ్మెల్యే, నిర్వాహకుల సేవా దృక్పథాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధి రమాదేవి, కుసుమ విజయ కుమారి, సీనియర్ సిటిజన్ కౌన్సిల్ అధ్యక్షుడు దూబే, మాజీ అధ్యక్షుడు పార్థసారధి, మాణిక్ రావ్ పాటిల్, బిఆర్ఎస్ పార్టీ సనత్ నగర్ డివిజన్ అధ్యక్షుడు కొలన్ బాల్ రెడ్డితో పాటు కరుణాకర్ రెడ్డి, అనంత రెడ్డి, రామ్ నివాస్ బన్సాల్, భద్రయ్య, కరీం లాలా తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

**COURT NOTICE**
**IN THE COURT OF THE HON'BLE, I ADDL. SENIOR CIVIL JUDGE RANGA REDDY DISTRICT AT: L.B. NAGAR**
O.S. No. 51 of 2026
Between:
Smt. Kamdadi Lakshmamma and others ...Plaintiffs
And
1) The Tahsildar, Hayathnagar Mandal, At. Hayathnagar, Ranga Reddy District
2) All concerned ... Defendants
To
All concerned ... Defendant No. 2
Take notice that the above-named Plaintiffs have filed the above suit against the defendants for declaration to declare them as the legal heirs and successors of Late Kandadi Ram Reddy S/o. Ranga Reddy who died on 01-02-2024, in respect of suit schedule property and the said case is posted on 13-03-2026 at 10.30 A.M. for appearance. If anybody having any objection in any manner may appear before the above said court on the said date and time mentioned above failing which the matter will be decided on merits.
SCHEDULE OF PROPERTY
All that part and parcel of Plot Nos. 53 admeasuring 230 Sq. yds, or equivalent to 192.28 Sq. mtrs., in Sy.No.275 and 290, in Arunodaya nagar Colony, situated at Bagh Hayathnagar Village, Hayathnagar Revenue Mandal, R.R. District, under Ward No.4, Block No.13 of GHMC, L.B.Nagar Circle and bounded by: North : 25 ft. Wide Road. East : Plot No. 52. South : Plot No. 59. West : Plot No. 54.
//BY ORDER OF THE COURT//
**G. JAGADEESH,** Advocate
Off: G-2, Laxmi Apartments, Nalgonda X Roads, Malakpet, Hyderabad-30
M. No.9505864025

**IN THE COURT OF THE HON'BLE X JUNIOR CIVIL JUDGE,CITY CIVIL COURTS COMPLEX AT HYDERABAD**
O.S.No. 211 OF 2026
BETWEEN :
1) Vyakaranam Mohana Lakshmi Narasimham @ Narasimham Mohana Lakshmi Vyakaranam, S/o. (Late) Sri. Vyakaranam Kameswara Rao, (Husband of (Late) Smt. Vyakaranam Sirish Kumari) Aged about : 84 years, Occupation : Retired Employee, R/o. H. No. 3-4-631, Flat No. 201, Sri Ganesh Legend Apartments, Narayanaguda, Himayathnagar, Hyderabad - 500 029 and 2 Others ..PLAINTIFF Nos. 1, 2,3.
AND
1) The Tahsildar, Himayathnagar Mandal, H. No. 1-7-106, 1065, Near RTC Kalyana mandapam, Vidyanagar Road, Musheerabad, Zamisthanpur, New Nallakunta, Hyderabad - 500 020. Cell no. 9848022338.
2) All Concerned ...DEFENDANT Nos. 1 & 2
TO
ALL CONCERNED
The above named plaintiffs have filed the above suit requesting this Hon'ble Court to declare themselves as the legal heirs of the deceased (Late) Smt. Vyakaranam Sirish Kumari W/o. Sri. Vyakaranam Mohana Lakshmi Narasimham @ Narasimham Mohana Lakshmi Vyakaranam who was expired on 28-08-2025 at Ucchvas Health Care Private Limited, 564 A -37, MLA Colony, Lotus Pond Road No. 12, Banjara Hills, Hyderabad - 500 096 to mutate the properties viz., (1) Flat No. 305 bearing GHMC No. 3-4-615/305, Mega City Residency admeasuring to 1310.00 Square feet with undivided share of 40.00 Sq. Yards out of the total extent of 1565 Sq. Yards situated in Narayanaguda, Hyderabad, bounded by North : Open to Sky :: South : Open to Sky and Flat No. 306 :: East : Open to Sky :: West : Corridor, stairs, Lift and Entrance :: (2) Plot No. 4 admeasuring to 500 Sq. Yards in Survey No. 794 of Kadthal Village, Amangal Mandal, Mahboobnagar District., and bounded by North : Plot No. 3 :: South : Plot No. 5 :: East : Land of Fortune Infra Developers (P) Limited :: West : 40' Wide Road (3) Plot Nos. 3 and 4 admeasuring to 1000 sq. Yards in Survey Nos. 737/1 & 738 of Kadthal Village, Amangal Mandal, Mahboobnagar District and bounded by North : Plot No. 2 :: South : Plot No. 5 :: East : Land of Fortune Township (P) Limited :: West : 40' Road :::: after that the deceased had constructed the villa by obtaining the necessary permissions from the concerned department. in their favour Vide O.S. No. 211 of 2026. The above suit is posted to 25-02-2026 for appearance. Please take notice that if any body having any objections in the above matter, they may appear before the Hon'ble X Junior Civil Judge, City Civil Court Complex at Hyderabad on 25-02-2026 at 10.30 a.m. either in person or through an advocate with necessary documents. Otherwise the same will be decided in exparte.
(BY ORDER OF THE HON'BLE COURT)
**K.V.S. SREEDHAR**
2-16-95, Prashanth Nagar, Uppal, Hyderbad-500 039. Cell No. 9949591593
COUNSELS FOR PLAINTIFFS

# ప్రజా హక్కుల పరిరక్షణకు అంకితభావంతో పనిచేయాలి : ఎమ్మెల్యే కృష్ణారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : ఆల్ ఇండియా పబ్లిక్ రైట్స్ ప్రొటెక్షన్ ఆర్గనైజేషన్

మెద్చల్--మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడిగా నియమితుడైన పుచ్చకాయల కిరణ్ కుమార్, ఎమ్మెల్యే శ్రీ కృష్ణారావు ని మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు పొందారు.బిఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణారావు కిరణ్ కుమార్‌ను అభినందిస్తూ, ప్రజల హక్కుల పరిరక్షణ సామాజిక సేవా కార్యక్రమాలలో అంకితభావంతో పనిచేయాలని సూచించారు. జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహించే క్రమంలో ప్రజల హక్కులను రక్షించడం, అవసరమైన వారికి న్యాయ సహాయం అందించడం, సామాజిక అవగాహన కార్యక్రమాలు చేపట్టడం, అత్యవసర పరిస్థితుల్లో సహాయ కార్యక్రమాలను సమన్వయం చేయడం వంటి అంశాలను ప్రాధాన్యంగా తీసుకోవాలని తెలిపారు. సమాజంలోని అన్ని వర్గాలతో బలమైన భాగస్వామ్యాన్ని నిర్మిస్తూ, న్యాయం కోసం నిలబడటం, ప్రజలకు అండగా ఉండటం, అలాగే మెద్చల్--మల్కాజిగిరి జిల్లా అభివృద్ధి మరియు సంక్షేమానికి కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు.

# కొచ్చిలో 70వ చలనచిత్ర పురస్కార వేడుకల సందడి




ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : దక్షిణాది చిత్రసీమలో అత్యంత ప్రతిష్టాత్మకంగా భావించే 70వ దక్షిణాది చలనచిత్ర పురస్కారాల నామినేషన్లు ప్రకటించడంతో సినీ వర్గాల్లో ఉత్సాహం నెలకొంది. కేరళ పర్యాటక శాఖ భాగస్వామ్యంతో ఫిబ్రవరి 21న కొచ్చిలోని అడ్లక్స్ అంతర్జాతీయ కన్వెన్షన్ కేంద్రంలో ఈ వేడుకలు ఘనంగా నిర్వహించనున్నారు. 2024 సంవత్సరంలో విడుదలైన మలయాళం, కన్నడ, తమిళం, తెలుగు చిత్రాలకు సంబంధించిన ఉత్తమ ప్రతిభకు ఈ పురస్కారాలు అందజేయనున్నారు. మలయాళ విభాగంలో 'ఆడుజీవితం' ఎనిమిది నామినేషన్లతో ముందంజలో నిలిచింది. ఉత్తమ చిత్రంగా 'ఆట్టం', 'ఆవేశం', 'భ్రమయుగం', 'మంజుమ్మెల్ బాయ్స్', 'ప్రేమలు', 'ఉల్లొ??క్కు' చిత్రాలు పోటీలో ఉన్నాయి. ఉత్తమ నటుడి విభాగంలో మమ్ముట్టి, ఫహద్ ఫాసిల్, పృథ్వీరాజ్ సుకుమారన్ వంటి ప్రముఖులు నిలిచారు. కన్నడలో 'కృష్ణం ప్రణయ సఖి', 'భీమ', 'బ్లింక్', 'బఘీరా' చిత్రాలు ప్రధాన పోటీలో ఉండగా, శివరాజ్‌కుమార్, సుదీప్, దునియా విజయ్ నామినేషన్లు పొందారు. తమిళ విభాగంలో 'అమరన్' పది నామినేషన్లతో అగ్రగామిగా నిలిచింది. విక్రమ్, ధనుష్, విజయ్ సేతుపతి, శివకార్తికేయన్ వంటి నటులు ఉత్తమ నటుడి విభాగంలో పోటీలో ఉన్నారు. తెలుగులో 'పుష్ప 2: ది రూల్', 'లక్కీ భాస్కర్', 'హను-మాన్' తలా ఏడు నామినేషన్లతో ముందంజలో ఉన్నాయి. అలాగే 'కల్కి 2898 ఏడీ', '35 చిన్న కథ కాదు', 'కమిటీ కుర్రోలు' ఉత్తమ చిత్ర విభాగంలో నిలిచాయి. ఉత్తమ నటుడి విభాగంలో అల్లు అర్జున్, జూనియర్ ఎన్టీఆర్, నాని, దుల్కర్ సల్మాన్ నామినేషన్లు పొందారు. ఉత్తమ నటి విభాగంలో రష్మిక మందన్న, నివేతా థామస్, అనుపమ పరమేశ్వరన్, మీనాక్షి చౌదరి చోటు దక్కించుకున్నారు. 'కల్కి 2898 ఏడీ' చిత్రానికి అమితాబ్ బచ్చన్ సహాయ నటుడిగా నామినేషన్ పొందడం విశేషంగా నిలిచింది. దక్షిణాది సినీ ప్రతిభకు ఈ పురస్కార వేడుక మరో మహత్తర వేదికగా నిలవనుంది.

# విజ్ఞాన శాస్త్రంపై శ్రద్ధ వహించడం శుభపరిణామం - అణు శాస్త్ర వేత్త జయరాజ్



ఎర్రగడ్డ..మేజర్‌న్యూస్.. విద్యార్థి దశనుండి పిల్లలు విజ్ఞాన శాస్త్రం మరియు సాంకేతిక విభాగంలో శ్రద్ధ వహించడం భావితారాలకు శుభపరిణామంగా నిలుస్తుందని ప్రముఖ అణుశాస్త్ర వేత్త పోఫేసర్ జయరాజ్ హర్షం వ్యక్తం చేశారు. బోరబండ డివిజన్ పరిధిలోని నాట్కో పీఎం శ్రీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు విజ్ఞన శాస్త్రంపై ఏర్పాటు చేసిన ప్రదర్శ నను జయరాజ్ ముఖ్యఅతిథిగా హాజరై తిలకించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగిఉన్న విజ్ఞనాన్ని వెలికి తీయడానికి ప్రదర్శన కార్యక్రమ నిర్వహానకు వారికి తోడుగా నిలుస్తున్న టీచర్లు అభినందనీయులు అని కొనియాడారు. సమాజ భద్రతకు దోహతపడేలా మనమందరం కలిసి ముందుకు సాగాల్సిన అవసరముందని సూచించారు. విజ్ఞాన శాస్త్రం మరియు సాంకేతిక సహాకారంతో రాబోవు ప్రమాదాలను గర్తిస్తే ముందస్తు జాగ్రత్తలు తీసుకొను ఆస్కారాం ఉంటుందని పేర్కొన్నారు. ప్రిన్స్‌పల్ గీత కల్పూరి మాట్లాడుతూ పీఎం శ్రీ అందజేసిన నిధులతో విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు సమకూర్చడంతో ఈ ప్రదర్శనను ఆవిష్కరించగలిగామని తెలియజేస్తు సంబంధిత శాఖ ఉన్నాత అధికారులు, అధ్యాపకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# తొవ్వ నేర్పిన పాఠం కవితా సంపుటి ఆవిష్కరణ



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 13 : ప్రముఖ రచయిత డా. గిన్నారపు ఆదినారాయణ రచించిన తొవ్వ నేర్పిన పాఠం కవితా సంపుటి ఆవిష్కరణ సభ తెలంగాణ భాష సాంస్కృతిక శాఖ సౌజన్యంతో సాహితి జిగిష సంస్థ ఆధ్వర్యంలో రవీంద్ర భారతిలోని సమావేశ మందిరంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య చింతకింది కాశీం పాల్గొని పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఆది నారాయణ చుట్టూ పరిసరాలలో జరిగే పరిస్థితులతో పాటు సమాజంలో జరుగుతున్న వాస్తవాలను కవితా సంపుటి రూపంలో తీసుకొచ్చారని పేర్కొన్నారు. ఆది నారాయణకు కవిత్వం రాసే శక్తి ఉందని భవిష్యత్తులో మరిన్ని పుస్తకాలు రచించాలని ఆకాంక్షించారు. అనంతరం కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత ఆచార్య ఎన్ . గోపికి పుస్తకాన్ని అంకితం చేశారు. హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం తెలుగు శాఖ అధ్యక్షులు ఆచార్య పిల్లలమర్రి రాములు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం తెలుగు శాఖ పూర్వ అధ్యక్షుడు ఆచార్య దార్ల వెంకటేశ్వర రావు, అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం తెలుగు శాఖ అధ్యక్షురాలు ఆచార్య ఎన్. రజిని, ప్రజాకవి మిట్టపల్లి సురేందర్ తదితరులు పాల్గొన్నారు. యువ కవి పేర్ల రాము గ్రంథ సమీక్ష చేశారు.

# డాక్టర్.కె.వి.రమణాచారి మహనీయుడు !

ముషీరాబాద్ మేజర్ న్యూస్:రాష్ట్ర ప్రభుత్వ మాజీ సలహాదారులు డాక్టర్ కె.వి రమణాచారి జన్మదినం సందర్భంగా రాగరాగిణి సిస్టర్స్ ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సంస్థ నిర్వాహకురా లు యం.వి. రమణ కుమారి, యం.వి సుబ్బలక్ష్మి, సమతలు ఆయన్ను శాలువాతో సత్కరించి, పూల బొక్కే అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



# ముఖ్యమంత్రి సహాయ నిధితో పేదలకు లబ్ధి

## ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఎంతో మంది పేదలు లబ్ది పొందుతున్నారని ఎల్బీనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి తెలిపారు. వనస్థలిపురం డివిజన్ గుంటి జంగయ్యనగర్ కాలనీకి చెందిన రవికుమార్ భుజం నొప్పికి సంబందించిన పలు సమస్యలతో బాధపడుతున్న నేపథ్యంలో ఆర్థిక పరిస్థితులు సరిగా లేక మెరుగైన వైద్యం కోసం ఎమ్మెల్యే దేవిరెడ్డి సుదీర్‌రెడ్డిని సంప్రదించారు. స్పందించిన ఎమ్మెల్యే వైద్య పరిక్షలలో భాగంగా చేయాల్సిన ఆపరేషన్‌కు కవాల్సిన డబ్బుల వివరాలను ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేయించారు. దానికి గాను వారికి లక్ష రూపాయల ఎల్.ఓ.సి చెక్కు మంజూరు అయింది. అట్టి చెక్కును శుక్రవారం ఎమ్మెల్యే బాధితుడు రవికుమార్‌కు అందజేశారు.

# మైనార్టీ యువతీ యువకులకు ఉచిత శిక్షణకు దరఖాస్తుల స్వీకరణ-జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి ఇలియాస్ అహ్మద్

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః అర్హత కలిగిన మైనార్టీ యువతీ,యువకులకు ఉచిత శిక్షణకోసం దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు,దరఖాస్తుల స్వీకరణకు ఈనెల21వ తేది చివరి తేదిఅని హైదరాబాద్ జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి ఇలియాస్ అహ్మద్ ఓ ప్రకటనలో తెలిపారు. ఎస్.ఎస్.సి.,ఇంటర్ విద్యార్హతలతో మొత్తం 26 కోర్సుటల్లో మూడు నెలల శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ముస్లీంలు,బౌద్దులు,జైనులు,పార్సీలు,సిక్కులకు,మైనార్టీ యువత,అభ్యర్థి వయస్సు 18నుంచి 35సంవత్సరాలలోపు ఉండాలని, అభ్యర్థి తల్లిదండ్రులు వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల్లో అయితే రూ.1.5లక్షలు,పట్టణ ప్రాంతాల్లో అయితే రూ.2.00లక్షలు ఉండాలని,తెల్ల రంగు రేషన్‌కార్డుకూడా కలిగి ఉండాలన్నారు. జాబితాలో చూపినవిధంగా ఏంచుకున్న శిక్షణ కోర్సుకు అనుగుణంగా అభ్యర్థికి కనీసం విద్యార్హతలు తప్పనిసరిగ్గా ఉండాలన్నారు. అర్హత కలిగిన మైనార్టీ అభ్యర్థులు జిల్లా మైనార్టీ సంక్షేమ కార్యాలయంలో ఆధార్ కార్డ్,అర్హత సర్టిఫికేట్,రెండు ఫోటోలు,వార్షిక ఆదాయ ధృవీకరణపత్రం కాపీలతోపాటు పూర్తి చేసిన దరఖాస్తును నాంపల్లి హజ్ హౌస్‌లోని 6వ అంతస్తులోగల 601లోగల జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి కార్యాలయంనందు నమోదు చేసుకోవాలని ఆయన తెలిపారు.

# పంచశీల స్కూల్‌లో మహా శివరాత్రి వేడుకలు



మూసాపేట, మేజర్ న్యూస్, మూసాపేటలోని పంచశీల స్కూల్‌లో శుక్రవారం మహా శివరాత్రి సందర్భంగా వేడుకలు భక్తి వాతావరణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు శివపార్వతుల వేషధారణలో ఆకట్టుకుని అందరినీ అలరించారు. పాఠశాల కరస్పాండెంట్ పంచశీల శ్రీనివాస్ మాట్లాడుతూ, భారతీయ సంస్కృతి, ఆధ్యాత్మిక విలువలను విద్యార్థులకు పరిచయం చేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. పండుగల ద్వారా సాంప్రదాయాల పట్ల గౌరవం పెంపొందుతుందని పేర్కొన్నారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పట్టాభిరామ్‌కు నివాళి!



పట్టాభిరామ్ 76వ జయం తి వేడుకలు త్యాగ రాయ గానసభలో జరి గాయి. మెజీషియన్ డే - గురుబ్రహ్మ పోస్టర్ ఆవి ష్కరించారు.ఈ కార్యక్ర మంలో పూర్వ సభాపతి సిరికొండ మధుసూ దనాచారి డా. వోలేటి పార్వ తీశం పత్రికా సంపాదకులు కే.రామ చంద్ర మూర్తి రేలంగి నర్సింహారావు జయ పట్టాభిరామ్ పాల్గొన్నారు.వంశీ ఆర్ట్ థియేటర్స్ వంశీ రామరాజు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు పట్టాభిరామ్ కు నివాళులు అర్పించారు.- **ముషీరాబాద్‌మేజర్ న్యూస్**

# మున్సిపల్‌లో హస్తం హవా

















## “నలందా పూర్వ విద్యార్థి ఉదయ్ నాగరాజు”

## “బ్రిటిష్ హౌస్ ఆఫ్ లార్డ్స్”సభ్యునిగా ప్రమాణ స్వీకారం

**▶▶ హర్షం వ్యక్తం చేసిన నలందా చైర్మన్ మంతెన శ్రీనివాస రాజా**

వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: వెంగళరావు నగర్‌లోని నలందా విద్యా సంస్థల పూర్వ విద్యార్థి ప్రతిష్టాత్మక బ్రిటిష్ పార్లమెంట్ జీవిత కాలపు సభ్యునిగా ప్రమాణ స్వీకారం చేశారు.. వెంగళరావునగర్ నలందా విద్యాలయం 1994 వ బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థి ఉదయ్ నాగరాజు ఈ ఘన విజయం సాధించారు. ఉదయ్ నాగరాజు బ్రిటిష్ పార్లమెంట్‌లోని ప్రతిష్టాత్మక హౌస్ ఆఫ్ లార్డ్స్ సభ్యునిగా (జీవితకాల సభ్యునిగా) ప్రమాణ స్వీకారం చేశారని, యునైటెడ్ కింగ్‌డం పార్లమెంట్‌లో కీలక భాగంగా గుర్తింపు పొందిన ఈ సభలో ఆయనకు సభ్యత్వం లభించడం తమ విద్యా సంస్థలకు అపూర్వ గౌరవంగా నిలిచిందని ఈ సందర్భంగా నలందా యాజమాన్యం పేర్కొంది. యునైటెడ్ కింగ్‌డమ్ పార్లమెంట్‌లో బుధవారం నిర్వహించిన ఘన కార్యక్రమంలో, సిద్దిపేట జిల్లా, కోహెడ మండలం, శనిగరం గ్రామానికి చెందిన ఉదయ్ నాగరాజు బ్రిటిష్ పార్లమెంటరీ సాంప్రదాయాల ప్రకారం ప్రమాణ స్వీకారం చేశారని వివరించింది. ఉదయ్ నాగరాజు తన పదవ తరగతి వరకు వెంగళరావునగర్‌లోని నలందా విద్యా సంస్థల్లో విద్యను అభ్యసించారని, విద్యార్థి దశనుంచే ఆయనలో కనిపించిన క్రమశిక్షణ, పట్టుదల, నాయకత్వ లక్షణాలు ఈ విశిష్ట స్థాయికి ఆయనను చేర్చాయని నలందా ఉపాధ్యాయులు ఈ సందర్భంగా పేర్కొన్నారు. నలందా తరగతి గదుల నుంచి ప్రపంచంలో అత్యంత గౌరవనీయమైన శాసన వ్యవస్థలలో ఒకటైన ఈ స్థాయికి ఎదగడం సంస్థకు, విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ఎంతో ప్రేరణనిచ్చే అంశంగా నిలిచిందని నలందా విద్యాసంస్థల చైర్మన్ మంతెన శ్రీనివాస రాజా ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ అరుదైన గౌరవం ఉదయ్ నాగరాజు వ్యక్తిగత కృషి, దూరదృష్టి, సేవాభావానికి నిదర్శనం మాత్రమే కాకుండా, నలందా విద్యాసంస్థలు దశాబ్దాలుగా అందిస్తున్న విలువల ఆధారిత విద్యకు ప్రతీకగా నిలుస్తోందని ఆయన తెలిపారు. తమ పూర్వ విద్యార్థి ఉదయ్ నాగరాజు ‘ హౌస్ ఆఫ్ లార్డ్స్’ సభ్యునిగా ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఇది తమ సంస్థకు, ఈ ప్రాంతానికి విశిష్ట గౌరవమని, తమకెంతో గర్వకారణమని చైర్మన్ మంతెన శ్రీనివాస రాజా అభిప్రాయపడ్డారు. ఉదయ్ నాగరాజు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నలందా విద్యా సంస్థల వెంగళరావునగర్ యాజమాన్యంతోపాటు, అధ్యాపక వర్గం, విద్యార్థులు, పూర్వ విద్యార్థుల సంఘం ఉదయ్ నాగరాజుకు హృదయ పూర్వక అభినందనలు తెలియజేశారు.




నలందా పూర్వ విద్యార్థి ఉదయ్ నాగరాజు.

# కార్పొరేటర్ కాలపరిమితి ముగింపు ప్రభావం?

● కార్పొరేటర్‌గా రోజా దేవి రంగారావు వేగవంతమైన స్పందన గుర్తు చేసుకుంటున్న ప్రజలు ● వడ్డేపల్లి ఎన్‌క్లేవ్ వద్ద డ్రైనేజీ పొంగిపొర్లింపు - నివాసితుల వేదన



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : గ్రేటర్ హైదరాబాద్ పరిపాలనా పునర్వ్యవస్థీకరణ, కార్పొరేటర్ల కాలపరిమితి ముగింపు నేపథ్యంలో కొన్ని డివిజన్లలో స్థానిక సమస్యల పరిష్కారం ఆలస్యమవుతోందని నివాసితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.గతంలో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్‌గా పనిచేసిన మాధవరం రోజా దేవి రంగారావు హయాం లో సమస్యలపై స్పందన వేగంగా ఉండేదని స్థానికులు గుర్తుచేస్తున్నారు. అప్పట్లో చిన్నా పెద్దా సమస్యలపై తక్షణ చర్యలు తీసుకునేవారని వారు పేర్కొంటున్నారు. ప్రస్తుతం అదే ప్రాంతంలో సమస్యలు తలెత్తుతున్నప్పటికీ, సంబంధిత అధికారులను సంప్రదించడంపై స్పష్టత లేక ప్రజలు అయోమయంలో ఉన్నట్లు చెబుతున్నారు. వడ్డేపల్లి ఎన్‌క్లేవ్ ముందు గత రెండు రోజులుగా డ్రైనేజీ నీరు పొంగిపొర్లుతున్నట్లు కాలనీవాసులు తెలిపారు. దుర్వాసన, చెత్త పేరుకుపోవడం, దోమల పెరుగుదల కారణంగా ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. "సమస్యను ఎవరికీ చెప్పాలో తెలియక ప్రతిరోజూ ఇబ్బందులు పడుతున్నాం. తక్షణమే అధికారులు స్పందించి డ్రైనేజీ లీకేజీని సరిచేయాలి" అని స్థానిక నివాసితులు కోరారు. ఈ అంశంపై సంబంధిత విభాగాల అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ప్రజా సంక్షేమమే ప్రజా పాలన లక్ష్యం

● వ్యక్తిగత విమర్శలు మానండి ● అభివృద్ధిపై అవగాహన లేకనే ఆరోపణలు ● హస్తినాపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శశిధర్ రెడ్డి



కర్మన్ ఘాట్ మేజర్ న్యూస్ : అభివృద్ధిపై అవగాహన లేకనే అసత్య ఆరోపణలకు తెరలేపారని హస్తినాపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శశిధర్ రెడ్డి ఆరోపించారు. కొంతమంది నేతలు పనిగట్టుకొని ప్రజలను తప్పు దోవ పట్టించే విధంగా ప్రజా సంక్షేమం కోసం పనిచేస్తున్న ప్రభుత్వంపై విమర్శలు చేయడం బాధాకరమన్నారు. ఎల్బీ నగర్ నియోజకవర్గంలో జరుగుతున్న ప్రతి అభివృద్ధి పని ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా పనులు జరుగుతున్నాయన్నారు. ఒకపని ప్రతిపాదన, మంజూరు, టెండర్, ప్రారంభం ఇవన్నీ పరిపాలనా ప్రక్రియలో భాగాలు అని తెలిపారు. అభివృద్ధి పనులు ముందు వెనక తారతమ్యాలు ఉండవని, ప్రజలకు ఉపయోగం కలగడం ముఖ్యము అని తెలిపారు. పనులు మంజూరు కావడానికి పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు. కలిసి కృషి చేయడం సహజం దానిని చిల్లర రాజకీయాలుగా చూపించడం సరైంది కాదు అని అన్నారు. అభివృద్ధి అనేది ఒక వ్యక్తి సొత్తు కాదు అది ప్రజల హక్కు అన్నారు. వ్యక్తిగత విమర్శలు చేయడం వల్ల ప్రాంతానికి లాభం లేదు అని తెలిపారు. అభివృద్ధి పనులపై స్పష్టమైన అవగాహనతో మాట్లాడాలి అన్నారు. ప్రజల ప్రయోజనాల కోసం కలిసి పని చేయడం మా లక్ష్యం అని తెలిపారు. ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మధు యాష్కీ గౌడ్ పై వ్యక్తిగత దూషణలు చేయడం తగదన్నారు. గత ఎన్నికల ఫలితాలను ప్రస్తావించడం ద్వారా ప్రస్తుత అభివృద్ధి పనులను తక్కువ చేసి చూపడం రాజకీయ పరిపక్వతకు సంకేతం కాదు అన్నారు.. ప్రజలు ఎవరు పని చేస్తున్నారు అనేది స్పష్టంగా గమనిస్తున్నారు అని తెలిపారు. అభివృద్ధి కోసం సహకారం అవసరం సవాళ్లుకాదు అన్నారు. మేము స్పష్టంగా చెబుతున్నాం వ్యక్తిగత విమర్శలు, అవమానకర వ్యాఖ్యలు ప్రజాస్వామ్యానికి మేలు చేయవు.. అభివృద్ధి కోసం కలిసి పని చేయాలనుకుంటే స్వాగతం ప్రజల కోసం చేసే ప్రతి మంచి పనికీ మేము కట్టుబడి ఉన్నాం. ప్రజలకు అవసరమైనది వివాదాలు. కాదు ఫలితాలు, మాటల యుద్ధం కాదు పనుల ద్వారా నమ్మకం ఏర్పడాలన్నారు. ఈ సమావేశంలో మహేష్, షాకీర్, సందీప్, రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వానికి మహిళా ప్రభుత్వ పెన్షనర్ల కృతజ్ఞతలు

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : మహిళా ప్రభుత్వ పెన్షనర్ ఉద్యోగులకు హెల్త్ స్కీమ్స్ , క్యాష్ లెస్ హెల్త్ కార్డు ఇచ్చేందుకు జీవో జారీ చేస్తానన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇతర మంత్రులకు తెలంగాణ గవర్నమెంట్ ఉమెన్ పెన్షనర్స్ అసోసియేషన్ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం అసోసియేషన్ చైర్ పర్సన్ ఆర్ ఉమాదేవి, కో చైర్మన్ కే ధనలక్ష్మి, కన్వీనర్ ఎస్ ఎం ఎల్ నాగమాంబ లు బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో ఇతర సభ్యులతో కలిసి మాట్లాడారు. ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల నుంచి 1.5 శాతం, అంతే మొత్తములో ప్రభుత్వము సైతం జత చేసి , ఆ మొత్తాన్ని ట్రస్టు రూపంలో తమకోసం ఖర్చు చేస్తామనడం శుభ పరిణామం అన్నారు. దీని ద్వారా వయస్సుతో వచ్చే వివిధ రకాల ఆరోగ్య సమస్యలకు నగదు రహిత చికిత్సను అందించేందుకు ఉపయోగపడుతుందని తెలిపారు.. అన్ని ప్రభుత్వ, ప్రైవేటు హాస్పిటల్లో ఈ సదుపాయాన్ని కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఒప్పుకున్నట్లు చెప్పారు. దీనితోపాటు వచ్చే నెల 10న మహిళా దినోత్సవాన్ని బషీర్బాగ్




ప్రెస్ క్లబ్ లో జరుపనున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా ఎల్బి స్టేడియంలో ఇండోర్ గేమ్స్ మహిళా పెన్షనర్స్ కు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్లు నాగమణి రెడ్డి, ఏ లలిత, కో కన్వీనర్లు భాగ్యలక్ష్మి, జి లక్ష్మి, సెక్రెటరీలు డి వరూధిని, గీతాంజలి, ట్రెజరర్ పి సుగుణ, సభ్యులు పద్మజ, రాధా రుక్మిణి, శ్యామల తదితరులు పాల్గొన్నారు

## దుర్గ పోచమ్మ దేవాలయ కమాన్‌కు భూమిపూజ చేసిన మాజీ మేయర్ బండ కార్తీక చంద్రారెడ్డి



సీతాఫలమండి, మేజర్ న్యూస్: తార్నాక స్ట్రీట్ నెంబర్ 10లోని శ్రీ దుర్గా పోచమ్మ దేవాలయానికి నూతనంగా చేపట్టిన కమాన్ నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు, మాజీ మేయర్ బండ కార్తీక చంద్రారెడ్డి, మాజీ డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి తదితరులు విశిష్ట అతిథులుగా పాల్గొని భూమిపూజ చేశారు. తార్నాక ప్రజలు అందరిని చల్లగా చూడాలని అమ్మవారిని వేడుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవుని దయతో, ఈ పవిత్ర స్థలానికి పునాది రాయి వేయడం ఒక ప్రత్యేక సందర్భం, భక్తుల ఐక్యత, విశ్వాసం మరియు భక్తి ఈ ఆలయ నిర్మాణానికి మరింత బలాన్ని ఇస్తాయి. అమ్మవారు ఆశీస్సులు అందరికీ ఉండాలని కోరుకుంటున్నాను అమ్మవారి కృపతో కమాన్ నిర్మాణం త్వరితగతిన పూర్తి కావాలని ఆకాంక్షించారు. ఆలయ అభివృద్ధికి ఈ విధంగా ముందుకు వెళ్లడం ఎంతో అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో తార్నాక వాసులు పాల్గొన్నారు.

## దేవి నగర్ పోచమ్మ ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు



కూకట్‌పల్లి, మేజర్ న్యూస్ : కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు దేవి నగర్‌లోని పోచమ్మ ఆలయ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేకు స్వాగతం పలికి ఆశీస్సులు అందజేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కార్పొరేటర్లు జూపల్లి సత్యనారాయణ, పండాల సతీష్ గౌడ్, సంతోష్, ప్రభాకర్ గౌడ్, చిన్న తులసి, అశోక్ తదితరులు పాల్గొన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై పూజల్లో పాల్గొన్నారు.

**ఫతేనగర్ లో..** ఫతేనగర్ డివిజన్‌లోని ఐ.జి.పురంలో నిర్వహించిన గురురవిదాస్ మహారాజ్ జీ జయంతి కార్యక్రమంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గురురవిదాస్ మహారాజ్ బోధనలు సమాజానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. కార్యక్రమంలో పండాల సతీష్ గౌడ్, బిక్షపతి, సురేష్ యాదవ్, కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సమత కుంభ్‌లో ఏవీ కాలేజ్ ఎన్ ఎస్ ఎస్ విద్యార్థులు!!




ముషీరాబాద్ మేజర్ న్యూస్ :సమత కుంభ్ కార్యక్రమంలో ఏవీ కాలేజీ ఆర్ట్స్ సైన్స్ కామర్స్ కాలేజ్ ఎన్ ఎస్ ఎస్ యూనిట్ విద్యార్థులు పాల్గొన్నారు.గణేష్ రుషిక యస్వంత్-ఇంచార్జ్‌గా వ్యవహరించారు.తడియారాధన పల్లకీ సేవ తదితర సేవా కార్యక్రమాల్లో ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు పాల్గొని సమతా కుంభ్ ను విజయవంతం చేశారు.వాలెంటీర్లుగా సేవలు అందించిన విద్యార్థులను ఇంచాటర్జ్ అభినందించారు.

## అంబిర్ సరస్సు పునరుద్ధరణపై సైబర్ బాద్ జోనల్ కమిషనర్‌కు వినతి



కూకట్ పల్లి మేజర్ న్యూస్: ప్రగతి నగర్ ప్రాంత ప్రజలకు కీలకమైన అంబిర్ సరస్సు పునరుద్ధరణ సమగ్ర అభివృద్ధి కోసం అంబిర్ లేక్ వాకర్ అసోసియేషన్ ప్రతినిధులు సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శ్రీజన ను మర్యాదపూర్వకంగా కలిశారు. అసోసియేషన్ తరపున జి. సాంబశివరావు, రామచందరరావు, ధనలక్ష్మి, గోవిందరాజులు, రాంబాబు సరస్సు ప్రస్తుత దుస్థితిని కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లారు. ముఖ్యంగా దుర్వాసన, మురుగునీటి ప్రవాహం, నీటి నాణ్యత క్షీణత, గుర్రపుడెక్క (నీటి కలుపు మొక్కలు) అధికంగా పెరగడం, ప్లాస్టిక్ వ్యర్థాల పేరుకుపోవడం వంటి సమస్యలు స్థానికులకు ఇబ్బందులు కలిగిస్తున్నాయని వివరించారు. సరస్సు పరిసరాల్లో సరైన వాకింగ్ ట్రాక్‌లు, లైటింగ్, సిసి కెమెరా నిఘా, భద్రతా చర్యలు అవసరమని, హెచ్ఎండిఏ చేపడుతున్న ప్లాంటేషన్, ఫెన్సింగ్ వాకింగ్ ట్రాక్ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని కోరారు. ఈ అంశాన్ని కమిషనర్ సానుకూలంగా పరిగణించి, సంబంధిత విభాగాలతో సమన్వయం చేసి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు.

# ఎలివేటెడ్ కారిడార్ ప్రాజెక్టు భూ నిర్వాసితులతో జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి అభిప్రాయ సేకరణ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఎలివేటెడ్ కారిడార్ ప్రాజెక్టు భూ నిర్వాసితులతో ప్రత్యేకంగా సమావేశం అయి,వారినుంచి అభిప్రాయాలను అడిగితెలుసుకున్నారు. సికింద్రాబాద్‌లోని ప్యారడైజ్ జంక్షన్‌నుంచి శామీర్‌పేట్ ఓ.ఆర్.ఓ. జంక్షన్‌వరకు 18.10కిలోమీటర్లు చేపట్టే కారిడార భూ సేకరణ ప్రక్రియలో భాగంగా హైదరాబాద్ పరిధిలోని ప్యారడైజ్ నుంచి లోతుకుంట పరిధివరకు 11.70 కిలోమీటర్ల భూ సేకరణకు సంబంధించి తిరుమలగిరి,కాకాగూడా, తోల్‌కట్ట,మచ్చ బొల్లారం గ్రామాలకు చెందిన భూ నిర్వాసితులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూసేకరణ ప్రక్రియలో పారదర్శకత,స్పష్టత ఉండేలా తగిన చర్యలు తీసుకుంటామని,ఎలివేటెడ్ కారిడార్ మార్గంలో ట్రాఫిక్ తగ్గింపు,కనెక్టివిటీ మెరుగుదల,పట్టణ మౌలిక సదుపయాల బలోపేతానికి ఈ ఎలివేటెడ్ కారిడార్ ప్రాజెక్టును చేపట్టడం ఎంతో ముఖ్యమన్నారు. ఎలివేటెడ్ కారిడార్ భూ నిర్వాసితులకు పరిహార విషయంలో ప్రభుత్వ విధి విధానాలు తెలియజేయడంద్వారా, నిర్వాసితుల అభిప్రాయాలనుకూడా స్వీకరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు భూ సేకరణ అధికారి అపర్ణ,హెచ్.ఎం.డి.ఎ. భూ సేకరణ అధికారి అర్చన,ఆర్ అండ్ బి. ,సంబంధిత అధికారులు,భూ నిర్వాసితులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా కమాన్ ఓపెనింగ్ కార్యక్రమం



నిజాంపేట్ మేజర్ న్యూస్ : నిజాంపేట్ రాజీవ్ గృహకల్పలో వెలిసినటువంటి శ్రీశ్రీశ్రీ ఉమామహేశ్వర స్వామి, శ్రీశ్రీ నల్ల పోచమ్మ దేవాలయం నందు కమాన్ ఓపెనింగ్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆలయ ధర్మకర్త కొలన్ శ్రీనివాస్ రెడ్డి, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ కొలన్ రాజశేఖర్ రెడ్డి పాల్గొని వారి చేతుల మీదుగా కామన్ శిలాఫలకాన్ని శుక్రవారం ఓపెనింగ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు పితాని శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు సరళ లక్ష్మణ్, జనరల్ సెక్రెటరీ ముద్దికుప్పం కుమార్ రెడ్డి, ట్రెజరర్ వివి రమణ, జాయింట్ సెక్రెటరీ దశరథ్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల రామకృష్ణ గుప్తా, ఎగ్జిక్యూటివ్ నెంబర్ సలాడి శివ, ఎగ్జిక్యూట్ నెంబర్, వై దాలి నాయుడు, ఎగ్జిక్యూట్ నెంబర్ ఎన్ బాలకృష్ణ, అంగ శ్రీనివాసరావు, ఏలూరి సత్య (నాని), బండ్ల విజయ్ కుమార్, లాలయ్య భక్తులు, నిజాంపేట్ పెద్దలు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ ప్రెస్ క్లబ్‌లో టీజీవో 20 26 దినచర్య పుస్తక ఆవిష్కరణ



సోమాజిగూడ/మేజర్ న్యూస్: హైదరాబాద్ ప్రెస్ క్లబ్ జనరల్ సెక్రటరీ రమేష్ వరికు ప్పల కు టీజీవో హైదరాబాద్ జిల్లా 20 26 దినచర్య పుస్తకాన్ని బహూకరించారు. ఈ సందర్భంగా మాట్లాడిన రమేష్, అధికారులు మరియు జర్నలి స్టులు పరస్పరం సమన్వయంతో పనిచేస్తే ప్రభుత్వం--ప్రజల మధ్య సేవల అందజేత మరింత మెరుగుపడుతుందని తెలిపారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో మీడియా పాత్ర ముఖ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీజీవో హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు ఎం బి కృష్ణ యాదవ్, వైస్ ప్రెసిడెంట్ ఇంజులా రెడ్డి, ఏం రవీందర్, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం సాదాసీదాగా జరిగినప్పటికీ పరస్పర సహకారంపై స్పష్టమైన సందేశాన్ని ఇచ్చింది.

# శ్రీ దాసాంజనేయ స్వామి దేవాలయంలో మహాశివరాత్రి ఉత్సవాలు



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : కొత్తపేట్ పరిధిలోని నాగేశ్వర నగర్ కాలనీలో ఉన్న శ్రీ దాసాంజనేయ స్వామి దేవాలయంలో మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఈ నెల 15వ తేదీ ఆదివారం ఘనంగా ఉత్సవాలు నిర్వహిం చనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. శివభక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని పంచే విధంగా ప్రత్యేక కార్యక్ర మాలు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. సమీపంలోని శ్రీ హనుమాన్ శీతలీకృత కార్యమండపంలో కూడా అవసరమైన సదుపాయాలు కల్పించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఉదయం 5.30 గంటలకు ప్రాతఃకాల అభిషేకంతో కార్యక్రమాలు ప్రారంభమవుతాయి. అనంతరం సామూహిక అభిషేకాలు నిర్వహించబడతాయి. భక్తులు కుటుంబ సమేతంగా హాజరై అభిషేకాల్లో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని కమిటీ సభ్యులు కోరారు. సాయంత్రం 6.30 గంటలకు ప్రదోషకాల అభిషేకం, నీరాజనం, మంత్రపుష్పం కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించబడతాయి. రాత్రి 12 గంటలకు లింగోద్భవ కాలాభిషేకం ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. అనంతరం శివపార్వతుల కళ్యాణ మహోత్సవం వైభవంగా జరుగుతుంది. కళ్యాణంలో పాల్గొనదలచిన భక్తులు రూ.516 చెల్లించి ముందస్తుగా నమోదు చేసుకోవాలని నిర్వాహకులు సూచించారు. ముందుగా సమాచారం అందించిన వారికి తగిన ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. ఆలయ ప్రధానార్చకులు శ్రీనికతాచార్యులు ,ఆలయ చైర్మన్ అంకతి శ్రీకాంత్, వైస్ చైర్మన్ జుట్టుకొండ సతీష్, ప్రధాన కార్యదర్శి గారేపల్లి రమేష్, కోశాధికారి పుట్ట రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాట్లు జరుగుతున్నాయి. కాలనీ వాసులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ భవాని శంకర స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ విజ్ఞప్తి చేసింది

# కరీంనగర్ కార్పొరేషన్ పై కాషాయ జెండా ఎగరడం చరిత్ర సృష్టించడమే

- బీజేపీ తొలిసారి కరీంనగర్ కార్పొరేషన్‌పై కాషాయ జెండా ఎగిరింది
- విజయం వెనుక కేంద్ర మంత్రి బండి సంజయ్ శ్రమ ఉంది
- కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం ఎన్ని కుట్రలు చేసినా ప్రజలు పట్టించుకోలేదు
- బిజెపి రెండు సీట్లతో ప్రారంభమై అధికారంలోకి వచ్చింది
- ఇక తెలంగాణలో సైతం బిజెపి అధికారంలోకి రాబోతోంది
- రంగారెడ్డి జిల్లా బిజెపి అర్బన్ ఉపాధ్యక్షురాలు చెన్నమనేని స్రవంతి



హైదరాబాద్, మేజర్ న్యూస్: కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పై కాషాయ జెండా ఎగరవేయడం చరిత్ర సృష్టించడమేనని రంగారెడ్డి జిల్లా అర్బన్ బిజెపి ఉపాధ్యక్షురాలు చెన్నమనేని స్రవంతి అన్నారు. మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ తెలంగాణలో తొలిసారి కార్పొరేషన్ పై కాషాయ జెండా ఎగరేసి రికార్డు స్రుష్టించడం జరిగిందన్నారు. కరీంనగర్ కార్పొరేషన్ పై కాషాయం జెండా ఎగరవేయడాన్ని ఆదర్శంగా తీసుకొని భవిష్యత్తులో గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికల్లో సైతం హైదరాబాద్ తోపాటు సైబరాబాద్, మల్కాజ్ గిరి కార్పొరేషన్లపై కాషాయ జెండా ఎగరేయబోతున్నం. ఎప్పుడెప్పుడు ఎన్నికలు వస్తాయా? అని ఎదురు చూస్తున్నాం"అని అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ కార్యకర్తలు కరీంనగర్ కార్పొరేషన్ పై కాషాయ జెండాను ఎగరేయడం చాలా గొప్ప విషయం అని అన్నారు. కరీంనగర్ ప్రజలు బీజేపీనే నమ్మారు. భారత ప్రధాని నరేంద్ర మోదీపై విశ్వాసంతోనే కేంద్ర ప్రభుత్వమే నిధులిస్తుందనే నమ్మకంతో... మోదీని చూసి బీజేపీకి ఓటేసి గెలిపించారు. హైదరాబాద్ ను మూడు ముక్కలు చేసి జీహెచ్ఎంసీని రేవంత్ రెడ్డి ఒవైసీ కళ్లల్లో ఆనందం మజ్లిస్ కు రాసిచ్చారు. కాంగ్రెస్ కు అదే మరణ శాసనం కాబోతోంది. సవాల్ చేసి చెబుతున్నాం... బాజాప్తా చెబుతున్నం... హైదరాబాద్ లోని మూడు కార్పొరేషన్లలో కాషాయ జెండా ఎగురుతుందన్నారు. కాషాయ కార్యకర్తలంతా ఎప్పుడెప్పుడు ఎన్నికలు వస్తాయా? అని ఎదురు చూస్తున్నాం అని స్పష్టం చేశారు. ఒక గెలుపు ఎంతో స్ఫూర్తినిస్తుందని గతంలో భారతీయ జనతా పార్టీ ప్రారంభంలో రెండు పార్లమెంట్ సీట్లు ఉండగా అది దేశంలోనే భారతీయ జనతా పార్టీ తిరుగులేని శక్తిగా అవతరించిందని అన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశం హిందూ మతానికి పెట్టింది పేరు అని బిజెపిని బలపరిచి హిందూ మతాన్ని మరింత ఇనుమడింప చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

# విశ్వకర్మ- వేద విజ్ఞానం:కొండపి శ్రీ వెంకట గణేష్ బాబు



ముషీరాబాద్, మేజర్ న్యూస్ : విశ్వ కర్మ సూక్త మంత్రములు - భావములను వేదాల నుండి సాక్ష్యంగా తీసుకుని ఓ పుస్తకంగా సమర్పించారు కొండపి శ్రీ వెంకట గణేష్ బాబు .దేశీయ విశ్వ బ్రాహ్మణ సంఘం/ శ్రీ వీర బ్రహ్మేంద్ర దేశీయ విశ్వబ్రాహ్మణ అసోసియేషన్ ( విశాఖ) - నుండి ఈ కరదీపిక వెలువడింది.వేద వాక్యాల్లో విశ్వకర్మ ప్రశస్తిని ఈ పుస్తకంలో వివరించారు.ఈ జగత్తును సృష్టించింది శ్రీ విరాట్ విశ్వకర్మ భగవానుడే - అని వేదాలు నిరూపించాయి. శ్వేతాశ్వ తరోపనిషత్తు ముండకోపనిషత్తు లాంటి ఉపనిషత్తులు బ్రాహ్మణాలు అరన్యకాలలో కూడా విశ్వ కర్మ భగానుని కీర్తించారు. విశ్వకర్మ సమాజానికి మూలం ఇదే!ఈ వారసత్వమే విశ్వ బ్రాహ్మణులు!! పూర్వ పండిత పరిశోధకులు వడ్డేపాటి నిరంజన శాస్త్రి కొండూరు వీర రాఘవా చార్యులు తదితరుల గ్రంధాలనుండి సేకరించి విశ్వకర్మ వేద విజ్ఞానం-ను కొండపి అందించారు. తండ్రి డాక్టర్ కొండపి నాగేశ్వరరావు మాతృ మూర్తి సీతా గోవిందమ్మ ల సంప్రదాయ వారసత్వాన్ని గణేష్ బాబు కొనసాగిస్తున్నారు.విశ్వకర్మ సాహిత్యాన్ని ప్రచారం చేస్తున్నారు గణేష్ బాబు.విశ్వ నిర్మాణ యజ్ఞం నకు ఆది విశ్వ కర్మ భగవానుడు.దీన్ని వేదాలు నిరూపించాయి.శుక్ల/ కృష్ణ యజుర్వేదాలు చెప్పిన అంశాలను ఈ పుస్తకంలో పొందుపరిచారు.వేదోచిత విశ్వకర్మ విజ్ఞాన్ని సులభ శైలిలో ఈ పుస్తకం వివరిస్తుంది.ఋగ్వేదమ్ ఆదర్వాణ వేదాల్లో విశ్వకర్మ పస్తావన ఉంది. చతుర్వేదాల్లో ఉన్న సూక్తాలను అర్ధాలతో పుస్తకం లో వివరించారు.సాహిత్యం సేవా కార్యక్రమాలను తమ ట్రస్ట్ / సంఘాలనుండి చేస్తున్నారు గణేష్ బాబు.వేదా ల లోని విశ్వ కర్మ విశిష్ట అంశాలను ఈ పుస్తకం మనకు తెలియజేస్తుంది!!

# బీరప్ప నగర్‌లో షైన్ కార్ వాష్ సెంటర్ ప్రారంభం

జీడిమెట్ల మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని బీరప్ప నగర్‌లో షైన్ కార్ వాషింగ్ సెంటర్‌ను శుక్రవారం రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కె.యం. ప్రతాప్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ రంగంలోనైనా క్రమశిక్షణ, పట్టుదలతో ముందుకు సాగితే విజయం సాధించగలరని అన్నారు. షైన్ కార్ వాషింగ్ సెంటర్‌కు శుభాభినందనాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో షైన్ కార్ వాషింగ్ సెంటర్ ప్రొప్రైటర్ రాజు సింగ్, సాయి, నవీన్, కమలాకర్, సికిందర్, ఉత్తేజ్ గౌడ్, అనిల్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



# పబ్లిక్ వర్క్స్ టు పబ్లిక్ వెల్ఫేర్

## ఎంపీ ఇంజనీర్లకు 'ఎస్కి' శిక్షణ



హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా చరిత్రలో 12 ఫిబ్రవరి 2026 ఒక అద్భుతమైన రోజుగా పరిగణించబడే సమయం వచ్చిందని మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టర్ మోహన్ యాదవ్ అన్నారు. భోపాల్ లోని ఇనిస్టిట్యూట్ అఫ్ ఇంజనీర్స్ లో గురువారం జరిగిన సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ... మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని పబ్లిక్ వర్క్స్ డిపార్టుమెంట్ ఇంజనీర్లకు హైదరాబాద్ లోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియా "పబ్లిక్ వర్క్స్ టు పబ్లిక్ వెల్ఫేర్" పై సామర్థ్య పెంపుదల శిక్షణ కార్యక్రమాలను నిర్వహించడానికి మెమొరాండం ఆఫ్ అండర్ స్టాండింగ్ ద్వారా ఒప్పంద పత్రాలను మార్చుకోవడం జరిగిందని ముఖ్యమంత్రి అన్నారు. మధ్య ప్రదేశ్ పబ్లిక్ వర్క్స్ డిపార్టుమెంట్ మంత్రి రాకేష్ సింగ్ సమక్షంలో జరిగిన ఈ ఒప్పంద పత్రాలను ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియా డైరెక్టర్ డాక్టర్ జి. రామేశ్వర్ రావు మధ్య ప్రదేశ్ రాష్ట్ర పబ్లిక్ వర్క్స్ ప్రిన్సిపాల్ సెక్రటరీ సుఖ్ వీర్ సింగ్ పరస్పరం ఇచ్చుకున్నారు. టెక్నో-మెనేజ్‌మెంట్ రంగాలలో పబ్లిక్ వర్క్స్ డిపార్టుమెంట్ లోని ఎలక్ట్రికల్, సివిల్ ఇంజనీర్లకు ఉన్నత స్థాయి శిక్షణ, సామర్థ్య వృద్ధి మరియు నిరంతర విద్య అందించడంలో ఈ ఒప్పంద పత్రాల ముఖ్య ఉద్దేశ్యమని





రామేశ్వర్ రావు ఈ సందర్భంగా అన్నారు. ఎలక్ట్రిక్ ఇంజనీర్లకు ఎలక్ట్రికల్ సేఫ్టీ, ప్రమాదాల గుర్తింపు, భద్రతా ప్రమాణాలు, ఎర్తింగ్ వ్యవస్థలు, రక్షణ వ్యవస్థలు, ప్రమాద నివారణ, ఎనర్జీ మేనేజ్‌మెంట్ (శక్తి నిర్వహణ), ఎనర్జీ ఆడిట్ విధానాలు, లోడ్ విశ్లేషణ, రేనివేబుల్ ఎనర్జీ , పవర్ డిస్ట్రిబ్యూషన్‌లో ఉత్తమ పద్ధతులు, నష్టాల తగ్గింపు, స్మార్ట్ గ్రిడ్ టెక్నాలజీలు బ్యాకప్ పవర్ వ్యవస్థలు తదితర విషయాలపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, సివిల్ ఇంజనీర్లకు సంబంధించి భవన ప్రణాళిక మరియు నిర్మాణ రూపకల్పన, ఐఎస్ కోడ్లు, భూకంప నిరోధక రూపకల్పన, స్థిరత్వం మరియు స్థిరమైన నిర్మాణం తదితర వాటిపై వర్క్‌షాపులు, సెమినార్లు, స్టడీ టూర్లు నిర్వహిస్తామని రామేశ్వర్ రావు ఈ సందర్భంగా తెలిపారు.సమావేశంలో ట్రైనింగ్ క్యాలెండర్ విడుదల, పి.ఎం. ఎస్ మాన్యువల్ విడుదల, 50 శిక్షణ కార్యక్రమాలకు సంబంధించి నిర్వహణ కోసం ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా తో ప్రాథమిక అవగాహన ఒప్పందం కుదుర్చుకోవడం జరిగినందుకు ఎస్కి డైరెక్టర్ డాక్టర్ జి. రామేశ్వర్ రావు హర్షం వ్యక్తం చేసారు సమావేశంలో పలువురు సీనియర్ ఇంజనీర్లు, ఇనిస్టిట్యూట్ అఫ్ ఇంజనీర్స్ సభ్యులు పాల్గొన్నారు

# పరిశుభ్రతపై రాజీ లేదు : ఉప కమిషనర్ చాముండేశ్వరి

## ఇంటింటి చెత్త సేకరణపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం



ఆల్విన్ కాలనీ, మేజర్ న్యూస్, పరిశుభ్రత నిర్వహణలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ ఉండదని ఆల్విన్ కాలనీ సర్కిల్ ఉప కమిషనర్ చాముండేశ్వరి స్పష్టం చేశారు. మురికివాడల్లో ఇంటింటి చెత్త సేకరణపై నిర్వహించిన ప్రత్యేక అవగాహన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా ఎస్ ఏ టి ఆటోలకు చెత్త ఇవ్వని ఇళ్ల యజమానులతో అధికారులు ప్రత్యక్షం గా మాట్లాడారు. చెత్తను రోడ్లపై వేయడం వల్ల ఆరోగ్య మరియు పర్యావరణ సమస్యలు తలెత్తుతాయని, తప్పనిసరిగా ఎస్ ఏ టి వాహనాలకు చెత్త అందించాలని సూచించారు. ఈ సందర్భంగా ఉప కమిషనర్ చాముండేశ్వరి మాట్లాడుతూ, నగర పరిశుభ్రతలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని తెలిపారు. ఎస్ ఏ టి చెత్త ఇవ్వని యజమానులను గుర్తించి తదుపరి చర్యలు తీసుకోవాలని డిఈ, ఏఈ ఎస్‌డబ్ల్యూఎ, అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు వెల్లడించారు. స్థానిక స్థాయిలో పరిశుభ్రతపై అవగాహన పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని అధికారులు తెలిపారు.

# ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సరోజినీ నాయుడు జయంతి వేడుకలు

కొండాపూర్,మేజర్ న్యూస్ : స్వాతంత్ర్య సమరయోధులను ఆదర్శంగా తీసుకొని దేశానికి సేవ చేయాల్సిన సామాజిక బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ అన్నారు.గురువారం స్వాతంత్ర సమరయోధురాలు సరోజినీ నాయుడు జయంతి వేడుకలు కొండాపూర్ డివిజన్ పరిధిలోని శారద హైస్కూల్ ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్కూల్ కరస్పాండెంట్ బందా నరేంద్ర బాబు అధ్యక్షత వహించారు. కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై సరోజి నాయుడు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సరోజిని 1879 ఫిబ్రవరి 13న హైదరాబాద్‌లోని ఒక బెంగాలీ కుటుంబంలో జన్మించారు. చివరికి బ్రిటిష్ వారి నుండి భారత దేశాన్ని విముక్తి చేయడానికి భారత జాతీయ కాంగ్రెస్ ఉద్యమం వైపు ఆకర్షితులయ్యారు. నేటి మహిళా నాయకురాలు ఆవిడ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని, మహిళా సంపూర్ణ అక్షరాస్యతకు, ఇంటా,



బయటా మహిళల భద్రతకు, సంక్షేమానికి, సంపూర్ణ మహిళా సాధికారతకు కృషి చేయడమే ఆమెకు మనమిచ్చే నిజమైన నివాళి అని అన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు శేషుబాబు, విద్యార్థిని, విద్యార్థులు మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శివరామకృష్ణ, అమ్మయ్య చౌదరి, వాణి సాంబశివరావు, శివరామిరెడ్డి, రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అనేక గుణాల సమాహారం జర్నలిస్టు వృత్తి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : జర్నలిజంలో రాణించడానికి భాషా పరిజ్ఞానం, అన్ని అంశాలు అధ్యయనం చేయాలన్న జిజ్ఞాస, విస్తృత పరిచయాలు, మంచి ప్రవర్తన వంటి గుణాలు తప్పనిసరి అని ప్రముఖ పత్రికా రచయిత గుండు వల్లీశ్వర్ అన్నారు. తెలంగాణ సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం డాక్టర్ దేవులపల్లి రామానుజరావు కళామందిరంలో ఏర్పాటైన పరిణతవాణి కార్యక్రమంలో ఆయన 124వ ప్రసంగం చేశారు. తెలుగు ఆంగ్ల పత్రికా రచయితగా, అనువాదకునిగా, ఇరువురు ముఖ్యమంత్రుల వద్ద ముఖ్య పౌర సంబంధాల అధికారిగా, ఆంధ్రప్రదేశ్ పత్రిక సంపాదకునిగా సేవలు అందించానని తెలిపారు. హైదరాబాద్, తిరుపతి, విశాఖపట్నం ఢిల్లీ మొదలైన చోట్ల 34 ఏళ్ళ పాత్రికేయ జీవితంలో ఎదురైన పలు సంచలనాత్మక అనుభవాలను వివరించారు. వార్తకు సమాచారం అందించిన వారిని గోప్యంగా ఉంచాలని,విలేకరి విజయంలో అది చాలా ముఖ్యమైన అంశమని అన్నారు. పరిషత్తు అధ్యక్షులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అధ్యక్షత వహించారు. వల్లీశ్వర్ పత్రికారంగానికి అందించిన విశిష్ట సేవలకు గాను తెలుగు విశ్వవిద్యాలయం నుంచి ప్రతిభా పురస్కారం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నుంచి కళా రత్న గౌరవాలు అందుకున్నారని పేర్కొన్నారు. పరిషత్తు ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె. చెన్నయ్య స్వాగతం పలికారు.కార్యక్రమ సమన్వయకర్త రామ్మూర్తి వందన సమర్పణ చేశారు.

# కాంగ్రెస్ ప్రభంజనం

## ఏఐసీసీ జాతీయ కో-ఆర్డినేటర్ పివి రవిశేఖర్‌రెడ్డి



అల్లాపూర్, మేజర్‌న్యూస్ : మునిసిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జైత్ర యాత్ర రాష్ట్రంలో మెజారిటీ స్థానాలు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడం తెలంగాణలో రెండెల్ల పాలనలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పట్ల ప్రజలు పూర్తి సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని ఏఐసీసీ జాతీయ కోఆర్డినేటర్ డాక్టర్ పివి రవిశేఖర్‌రెడ్డి అన్నారు. పంచాయితీ ఫలితాలే మునిసిపల్‌లో రిపీట్ ఐయ్యాయన్నారు. ఏఐసీసీ సెక్రటరీ మీనాక్షీ నటరాజన్ ఆదేశాల మేరకు హుటాహుటీన వనపర్తి జిల్లా మక్తల్ నియో జకవర్గం, ఆత్మకూరు మునిసిపాలిటీలో తొమ్మిది రోజులుగా పది వార్డుల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల తరపున ప్రచారం నిర్వహించానని మెజారిటీ వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులు ఘన విజయం సాధించడముతో మునిసిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన ఆధిక్యాన్ని ప్రదర్శించి ఆత్మకూరు మేయర్ పీఠాన్ని సునాయాసంగా దక్కించుకోనుందన్నారు. స్థానిక మంత్రి వాటికి శ్రీహరి గత పదేళ్లుగా అభివృద్ధికి నోచుకోని ఆత్మకూరు మునిసిపాలిటీని రెండేళ్లలో అభివృద్ధి చేశారన్నారు. గెలుపొందిన అభ్యర్థులకు రవిశేఖర్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.

సూర్య
విలేకరులు కావలెను
కావలసిన సెంటర్లు
ఉప్పల్, నాచారం, మల్లాపూర్, కాప్రా
ఆసక్తి గల అభ్యర్థులు
సిటీ ఇన్‌ఛార్జ్ : నాగభూషణం, హెచ్ఆర్
9494662279
నంబర్‌ను సంప్రదించగలరు.
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072

# కూకట్‌పల్లిలో 'మార్టిగేజ్ దందా' రాజ్యం!

- మార్టిగేజ్ రిలీజ్ కాగానే అక్రమ అంతస్తుల వరద
- న సిగ్గు... న నిర్లజ్జ! అధికారుల బరితెగింపు పరాకాష్ట
- టాస్క్ ఫోర్స్ కాగితాలకేనా?
- కమిషనర్ సార్... ఈ టౌన్ ప్లానింగ్ అవినీతికి అడ్డుకట్ట ఎప్పుడు?



OFFICE OF THE GREATER HYDERABAD MUNICIPAL CORPORATION
BuildNow
OCCUPANCY CERTIFICATE

| | | | |
|---|---|---|---|
| OC Proceedings No: | 006903/GHMC/03279/SWOC/KPL2/2025 | Occupancy Issued Date: | 22/09/2025 |
| Building Permit No: | 3863/GHMC/KPL/2024-BP | Building Permit Date: | 06/12/2024 |
| Building File No: | 011685/GHMC/5383/KPL2/2024-BP | | |
| Building Commencement date submitted by the Applicant | | | 07/12/2024 |
| Building Completion date submitted by the Architect | | | 11/09/2025 |
| F. RWH (RAIN WATER HARVESTING) PITS | | | |
| As per Sanctioned Plan/Building Permit Order | 3 | | |
| As per Constructed Plan | 3 | | |

The Owners/Builder/Developer/Licensed Architect/Engineer/Structural Engineer have given the Building Completion Notice that the building has been completed as per the specifications of Sanctioned Plans and it is declared that the building conforms in all respects to the requirements of the building regulations contained under the statutory provisions in the respective Municipal Act and Building Bye Laws/Rules issued by the Govt.

**This is to certify that the building has been inspected and is declared fit for occupation.**

| A. APPLICANT DETAILS | |
|---|---|
| Name of the Owner/Developer | Smt B. URMILA AND 2 OTHERS |
| Represented By | W/o Late B.M. SATYANARAYANA |

| B. LOCATION OF THE PROPOSED SITE | |
|---|---|
| Plot No. | 302 |
| House No | - |
| Survey Number | 148 |
| Locality | HYDERNAGAR VILLAGE |
| Street/Road | GOPAL NAGAR HOUSE BUILDING SOCIETY |
| Village | Hydernagar |
| Mandal | Kukatpally (Medchal - Malkajgiri) |
| District | Medchal - Malkajgiri |
| Circle | Kukatpally Circle 24 |
| Zone | Kukatpally Zone |

| C. DETAILS OF THE COMPLETED BUILDING | |
|---|---|
| Due date for completion of the building | 05/12/2027 |

కూకట్ పల్లి మేజర్ న్యూస్,కూకట్‌పల్లి జోన్‌లో టౌన్ ప్లానింగ్ అవినీతి రోజురోజుకు మితిమీరిపోతోంది. చట్టం, నిబంధనలు, ప్రజల భద్రత అన్న మాటలు ఇక్కడ కేవలం పుస్తకాల్లో మాత్రమే మిగిలిపోయా యన్న విమర్శలు వినిపిస్తున్నాయి. న సిగ్గు... న నిర్లజ్జ అన్నట్టుగా వ్యవహరిస్తున్న కొందరు అధికారులు బహిరంగంగానే బరితెగింపును ప్రదర్శిస్తూ, అక్రమ నిర్మాణాలకు తామే మార్గదర్శకులుగా మారారన్న ఆరోపణలు ప్రజల్లో ఆగ్రహాన్ని రగిలిస్తున్నాయి. జోనల్ కార్యాలయంగా రూపాంతరం చెందగానే అవినీతి దాహానికి ఆనకట్టలు తెగిపోయినట్లుగా పరిస్థితి తయారైందని స్థానికులు వాపోతున్నారు. ఎడాపెడా అనుమతులు, కళ్లముందే అక్రమ నిర్మాణాలు... అన్నింటినీ అధికారులు కళ్లప్పగించి చూస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. **మార్టిగేజ్ రిలీజ్ అంటే అక్రమాలకు లైసెన్సా?..** కూకట్‌పల్లి **జోన్‌పరిధిలో ఇప్పుడు ఒకే మాట బహిరంగంగా వినిపిస్తోంది---** "మార్టిగేజ్ రిలీజ్ అయిందా? ఇక అదనపు అంతస్తులు ఓకే!" మార్టిగేజ్ కాగానే "ముడుపులు ఇచ్చుకోండి... ఇంకో ఫ్లోర్ వేసేసుకోండి" అంటూ అధికారులే సూత్రధారులుగా మారుతున్నారన్న ఆరోపణలు కలకలం రేపుతున్నాయి.

డివిజన్ ఏదైనా సరే...కెపిహెచ్బి కావచ్చు, వసంత నగర్ కావచ్చు, హైదర్ నగర్ కావచ్చు--- మార్టిగేజ్ రిలీజ్ కాగానే అదనపు అంతస్తుల నిర్మాణం మొదలవుతోందని స్థానికులు చెబుతున్నారు. ఇది యాదృచ్ఛికమా? లేక వ్యవస్థాగత అవినీతికా? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

దండుకునే అధికారులే 'ఉచిత సలహాదారులా?'

అనుమతులు ఇచ్చి, మార్టిగేజ్ రిలీజ్ చేసి, ఆపై మరింత గిట్టుబాటు కోసం **"ఇంకో అంతస్తు వేసుకోండి.. మేమున్నాం"...** అంటూ టౌన్ ప్లానింగ్ అధికారులు ఉచిత సలహాలు ఇస్తున్నారన్న ఆరోపణలు తీవ్రంగా వినిపిస్తున్నాయి.

ఎవరైనా ఫిర్యాదు చేస్తే "ఫలానా నేత సిఫారసు" అని చెప్పి తప్పించుకోవడం, ఉన్నతాధికారులు ప్రశ్నించినా అదే డొంకతిరుగుడు సమాధానాలతో తప్పించుకోవడం పరిపాటిగా మారిందని ప్రజలు మండిపడుతున్నారు.



**అక్రమాలపై చర్యలా? లేక సెటిల్మెంట్లా?**

మార్టిగేజ్ రిలీజ్ అనంతరం జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదులు అందగానే, కూల్చివేతల కోసం కాదు...

సెటిల్మెంట్ల కోసం రంగంలోకి దిగుతున్నారని టౌన్ ప్లానింగ్ అధికారులపై తీవ్ర ఆరోపణలు ఉన్నాయి. వార్తలు వస్తే విచారణ తప్పదన్న భయంతో, తామే ఫోన్లు చేసి బిల్డర్లను పిలిపించి "సెటిల్ చేసుకోండి"

అంటూ రింగ్‌మాస్టర్లుగా వ్యవహరిస్తున్నారన్న విమర్శలు కూకట్‌పల్లి జోన్ అంతటా వినిపిస్తున్నాయి.

**టాస్క్ ఫోర్స్ ఎందుకు ఫలితం ఇవ్వలేదు?...** టౌన్ ప్లానింగ్ అవినీతిని అరికట్టేందుకు గత తెలంగాణ ప్రభుత్వం స్పెషల్ టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేసినా, అది కేవలం కాగితాలకే పరిమితమైందన్న అభిప్రాయం అన్ని వర్గాల్లో వ్యక్తమవుతోంది. నిబంధనలు ఎంత కఠినంగా మారాయో, అధికారుల దోపిడీ అంతకంటే కఠినంగా మారిందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రత్యేక విభాగాలు ఏర్పాటు చేయడం సరిపోదని, వాటి పనితీరుపై నిరంతర అజమాయిషీ లేకపోతే అవినీతికి కట్టడి అసాధ్యమన్నది నిపుణుల అభిప్రాయం.

**కమిషనర్ సార్... ఇప్పటికైనా చర్యలుంటాయా?...** కూకట్‌పల్లి జోన్ టౌన్ ప్లానింగ్ వ్యవస్థ పనితీరుపై కఠిన సమీక్షలు

అకస్మిక తనిఖీలు అవినీతి అధికారులపై స్పష్టమైన చర్యలు తీసుకోకపోతే, ఈ అక్రమాలకు మౌనసమ్మతి తెలిపినట్లేనని ప్రజలు హెచ్చరిస్తున్నారు. కమిషనర్ సార్...బిఇది నిర్లక్ష్యమా? లేక వ్యవస్థాగత అవినీతినా? మార్టిగేజ్ పేరుతో సాగుతున్న ఈ దందాకు అడ్డుకట్ట ఎప్పుడు పడుతుంది?

## బీసీల ఉసురు తగిలే రిజర్వేషన్ వ్యతిరేకి మాధవరెడ్డి ఓటమి

- బీసీ ద్రోహి మాధవరెడ్డిని ఓడించిన కేశవాపూర్ ప్రజలకు అభినందనలు
- మాధవరెడ్డిని నిలబెట్టిన మల్లారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ బీసీలకు ఇప్పటికైనా క్షమాపణ చెప్పాలి
- బీసీలకు వ్యతిరేకంగా ఎవరు వెళ్లిన వారికి మాధవరెడ్డి గతే పడుతుంది
- బిసి జేఏసీ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ వెల్లడి

హైదరాబాద్, మేజర్ న్యూస్: మున్సిపల్ ఎన్నికలలో మూడుచింతలపల్లి మున్సిపాలిటీ పరిధిలోనీ కేశవాపూర్ వార్డు కౌన్సిలర్ బిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసిన బిసి రిజర్వేషన్ల వ్యతిరేకి బుట్టంగారి మాధవరెడ్డి, బీసీల ఉసురుతగిలి ఓటమి పాలయ్యారని బీసీ జేఏసీ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. బీసీల నోటికాడు ముద్దను గుంజుకుని, బిసిల తినే కంచంలో మన్ను పోసిన బీసీ ద్రోహి మాధవరెడ్డిని ఓటు ఆయుధంతో ఓడించాలని తాము ఇచ్చిన పిలుపును గౌరవించి కేశవపూర్ బీసీ ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్ మద్దతు పలికే అగ్రకుల ప్రజాస్వామ్యవాదులు ఒక్కటై తగిన శాస్తి చేశారని, ఇందుకు తెలంగాణ రాష్ట్రంలోని మూడు కోట్ల మంది బీసీ ప్రజల తరపున ఓడించిన కేశవాపూర్ వార్డు ప్రజలకు అభినందనలు



తెలియజేశారు. బీసీ రిజర్వేషన్ల వ్యతిరేకిని చేరదీసి గులాబీ కండువ కప్పి, బీ ఫామ్ చేతిలో పెట్టిన బిఆర్ఎస్ పార్టీ, మాధవరెడ్డిని గెలిపించాలని ప్రచారం నిర్వహించిన చామకూర మల్లారెడ్డి ఇప్పటికైనా తక్షణమే బీసీ సమాజానికి క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు లేనిపక్షంలో బీసీ సమాజం ముందు బిఆర్ఎస్ ను , మల్లారెడ్డిని దోషి గా నిలబెడతామని ఆయన హెచ్చరించారు.

న్యాయమైన, ధర్మమైన బీసీ రిజర్వేషన్ల పెంపును భవిష్యత్తులో దయచేసి ఎవరు అడ్డుకోవద్దని, ఎవరైనా అడ్డుకోవాలని చూస్తే మెజార్టీగా ఉన్న బీసీలు కచ్చితంగా వాళ్లని బీసీ ద్రోహులుగా ప్రకటించి మాధవ రెడ్డి నీ ఏ విధంగా ఓడించామో అదే విధంగా రిజర్వేషన్ వ్యతిరేకుల కూడా రాజకీయంగా భూస్థాపితం చేస్తామని జాజుల శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు.

## కందుకూర్ గర్ల్స్ హైస్కూల్ లో స్వపరిపాలన దినోత్సవం

కందుకూరు, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 13): కందుకూరు మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు.శుక్రవారం జరిగిన కార్యక్రమంలో వివిధ హోదాలలో అనుకసరిస్తూ తమ ప్రతిభ పాటవము లను ప్రదర్శించారు. ఈ సందర్భంగా స్వపరిపాలన దినోత్సవ అధికారులుగా ప్రధానోపాధ్యాయులు గా టీచర్ లుగా వరుసగా కలెక్టర్ గా అంకర్ల మీనా, జిల్లా విద్యాధికారిగా కొమ్ము గళ్ళ ఇందు,ఉపవిద్యాధికారి నార్ల కంటి తను శ్రీ,మండల విద్యాధికారి కొమ్ము గళ్ళ శ్రీవల్లి, ప్రధానోపాధ్యాయులుగా ఎం ప్రీతి, ఉపాధ్యాయులుగా అందుగుల అర్చన, ఢిల్లీ శ్రీ వర్ష,ఢిల్లీ హరిని, ఢిల్లీ హర్షిని, కాకి వాసిని, ఎం భార్గవి, కోడిగంటి అనూష,కొమ్ము గళ్ళ కీర్తన, ఎడ్ల కృత్విక,పాముల వైష్ణవి,తెలకలపల్లి సలోని, పాతావత్ సంస్కృతి, బి నవ్య,రమ్య, బోదాస్ పల్లవి, ఎడ్ల నిహారిక,మల్లిక, కొమ్ము గళ్ళ వైష్ణవిలు తమ బోధనలతో తరగతి గదులను అలరించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ కవిత అధ్యక్షతన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా స్వపరిపాలన విద్యార్థులను ఉద్దేశించి

ఉపాధ్యాయులు కవి పండితులు కె గోపాల్, మణిమాల, మంజులత, లక్ష్మీదేవి, కాంచన, పుష్ప, చంద్రకళ లు మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తు లోతమ కలలను నిజం చేసుకోవడానికి ఇష్టపూర్వకంగా అభ్యసన జరగాలని వారు పిలుపునిచ్చారు.

## స్టాండర్డ్ ఇంజనీరింగ్ టెక్నాలజీ కొత్త కార్పొరేట్ ఐడెంటిటీ ఆవిష్కరణ




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : స్టాండర్డ్ ఇంజనీరింగ్ టెక్నాలజీ లిమిటెడ్ (మునుపటి పేరు స్టాండర్డ్ గ్లాస్ లైనింగ్ టెక్నాలజీ లిమిటెడ్) శుక్రవారం నాడు తన కొత్త కార్పొరేట్ ఐడెంటిటీ ప్రారంభాన్ని ప్రకటించింది. కంపెనీ పేరు మార్పు అనంతరం బ్రాండ్ అభివృద్ధిలో ఇది ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుంది. స్టాండర్డ్ గ్లాస్ లైనింగ్ టెక్నాలజీ లిమిటెడ్ నుండి స్టాండర్డ్ ఇంజనీరింగ్ టెక్నాలజీ లిమిటెడ్‌గా పేరు మార్పు జరిగిన విషయం గురించి కంపెనీ ఇప్పటికే స్టాక్ ఎక్స్ఛేంజ్‌లకు సమాచారం ఇచ్చింది. ఈ కొత్త కార్పొరేట్ ఐడెంటిటీ ఆవిష్కరణ, ఆ మార్పుకు దృశ్య రూపంగా నిలుస్తూ, కంపెనీ విస్తరించిన పరిమాణం, కార్యకలాపాల పరిధి మరియు వ్యూహాత్మక దిశకు అనుగుణంగా బ్రాండ్ ఐడెంటిటీని సరిపోలుస్తుంది. స్టాండర్డ్ ఇంజనీరింగ్ టెక్నాలజీ లిమిటెడ్ ప్రొమోటర్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ కందుల నాగేశ్వరరావు మాట్లాడుతూ, ఈ పరిణామం గ్లాస్ లైనింగ్ వ్యాపారం నుండి దూరమవడాన్ని సూచించదని తెలిపారు. గ్లాస్ లైనింగ్ కంపెనీ యొక్క డీఎన్‌ఏలో ప్రధాన భాగంగానే కొనసాగుతూ, అత్యంత వేగంగా ఎదుగుతున్న మరియు లాభదాయకమైన విభాగాలలో ఒకటిగా ఉంది. కొత్త బ్రాండ్ ఐడెంటిటీ, భావన నుండి కమిషనింగ్ వరకు ఒకే బాధ్యత కింద సంక్లిష్టమైన, బహుళ శాస్త్రాల ప్రాజెక్టులను అమలు చేయగలిగే హై-ప్రెసిషన్, సమగ్ర ఇంజనీరింగ్ వేదికగా కంపెనీ ప్రయాణాన్ని ప్రతిబింబిస్తుంది. కొత్త ఐడెంటిటీ ప్రధానంగా క్రింది అంశాలను ప్రతిబింబిస్తుంది. కంపెనీ విస్తరించిన ఇంజనీరింగ్ మరియు తయారీ సామర్థ్యాలు బలమైన టర్న్‌కీ మరియు ఎండ్-టు-ఎండ్ అమలు సామర్థ్యాలు పెరుగుతున్న గ్లోబల్ ఉనికి మరియు ఆశయాలు కేవలం పరికరాల సరఫరాదారుగా కాకుండా, కస్టమర్లకు దీర్ఘకాలిక వ్యూహాత్మక భాగస్వామిగా తన స్థానాన్ని బలోపేతం చేయడం కంపెనీ మేనేజ్‌మెంట్ ప్రకారం, ఈ మార్పు ఆలోచనాత్మకంగా, క్రమశిక్షణతో మరియు కస్టమర్ కేంద్రంగా అమలు చేయబడింది. ఔషధ, రసాయన మరియు అనుబంధ ప్రాసెస్ పరిశ్రమలకు సేవలందించే విస్తరించగల, నాణ్యమైన ఇంజనీరింగ్ వేదికను నిర్మించాలనే కంపెనీ దీర్ఘకాలిక వ్యూహానికి ఇది అనుగుణంగా ఉంది. కంపెనీ తన ప్రధాన గ్లాస్ లైనింగ్ వ్యాపారాన్ని మరింత బలోపేతం చేస్తూనే, విస్తృత ఇంజనీరింగ్ మరియు సమగ్ర పరిష్కారాల పోర్ట్‌ఫోలియోలో వేగవంతమైన వృద్ధిని కొనసాగిస్తుంది

## ఆసీఫ్‌నగర్ ఫిల్టర్‌బెడ్స్‌లో గార్వి షరీఫ్ ఉత్సవంపాల్గొన్న వాటర్ వర్క్స్ ఎంప్లాయిస్ యూనియన్ నేతలు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : హైదరాబాద్ ఆసీఫ్‌నగర్ ఫిల్టర్‌బెడ్స్‌లో శుక్రవారం నాడు గార్వి షరీఫ్ ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి వాటర్ వర్క్స్ ఎంప్లాయిస్ యూనియన్ తెలంగాణ అధ్యక్షులు జి. రాంబాబు యాదవ్ తో పాటు ప్రధాన కార్యదర్శి ఎల్లమ్మయ్య, అసోసియేట్ అధ్యక్షులు జి. లక్ష్మీనారాయణ, మేడ్చల్ శ్రీనివాస్, చీఫ్ వర్కింగ్ ప్రెసిడెంట్ మహమ్మద్ జమీల్ అహ్మద్ , ఎంఈడబ్ల్యూఏ అధ్యక్షులు ఖాజా జవహర్ అలీ , ప్రధాన కార్యదర్శి సయ్యద్ అక్తర్ అలీ , అలాగే డబ్ల్యూడబ్ల్యూఈయూటీ వర్కింగ్ ప్రెసిడెంట్స్ వెంకటేష్ యాదవ్, శ్రీనివాస్ రెడ్డి,నిరంజన్, ఉదయ్ కుమార్ యూనియన్ నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్యార్మీ షరీఫ్ వేడుకలను ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని, గత 35 ఏళ్లుగా కులమతాలకు అతీతంగా జరుగుతున్న ఈ జెండా పండుగకు ఈసారి కూడా ప్రజలు భారీగా హాజరై కార్యక్రమాన్ని మరింత ప్రత్యేకం చేశారన్నారు. జెండా ఊరేగింపు, ప్రత్యేక ప్రార్థనలలో స్థానికులు పాల్గొని సామరస్యానికి చక్కని ఉదాహరణ ప్రదర్శించారన్నారు. హిందూ, ముస్లిం, ఇతర మతాలకు చెందిన వారు కలిసి పాల్గొనడం ఈ కార్యక్రమానికి విశేషాకర్షణగా నిలిచిందన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని నిర్వాహకులను అభినందించారు. ఈ ఉత్సవం ఎప్పుడూ మతసామరస్యానికి చిరునామా అని పేర్కొన్నారు. 35 ఏళ్లుగా ఎలాంటి భేదాభిప్రాయాలు లేకుండా జరుగుతున్న గ్యార్మీ షరీఫ్ పండుగ ఇక్కడి ప్రజల ఐక్యతను చాటి చెబుతోందన్నారు. అందరికీ ఆయురారోగ్యాలు, శాంతి, సుఖసంతోషాలు కలగాలని వారు ప్రార్థించారు.